నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com



.న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్

34వ రామానుజన్ నేషనల్ మాథ్స్ ఒలంపియాడ్ ఫైనల్ లెవెల్ లో న్యూ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి అశోక్ కుమార్ తెలిపారు పాఠశాలకు చెందిన ఎం నిషిత, ఏ అనిరుద్ ,సిహెచ్ చంద్ర శ్రీ నందన్, పి రాజ్ కుమార్, కృత్విక జిల్లా స్థాయి ప్రధాన ర్యాంకులు సాధించారని తెలిపారు. జి వికాస్, సిహెచ్ భరత్, పి సరస్వతి, కే హిమశ్రీ, కే హర్షిత్ రెడ్డి, ఎస్ ఆఫ్షన్ మహక్ విద్యార్థులు జిల్లా స్థాయి ద్వితీయ ర్యాంకులు, ఎస్ సామ్యూల్ రాజ్, జి విగ్నేష్, మినహాజ్, కె లోహిత, ఎస్.కె రెహమాన్ జిల్లా స్థాయి ర్యాంకులు సాధించాలని తెలిపారు. పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల ఇంచార్జి కే లింగయ్య పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్ స్కూల్‌లో స్వపరి పాలనా దినోత్సవం

నవతెలంగాణ- మిర్యాలగూడ



పట్టణంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రజా ప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యాశాఖ మంత్రిగా టి.నక్షత్ర, ఆర్డీడిగా హారిక, కలెక్టర్‌గా మదిహ, డీఈవోగా ఎస్ కే రుబీనా, ఎంఈఓగా అన్విత కరస్పాండెంట్ గా సాయికృష్ణ, ప్రిన్సిపాల్‌గా అన్షిత వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడ్తాయన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శిరీష ఉపాధ్యాయులు భవాని, పరమేశ్వరి, పద్మ సుజాత, స్వప్న, సుజాత, నాగలక్ష్మి, నాగిరెడ్డి, వరప్రసాద్, లావణ్య, వనజ, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, సుమన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

అంకెల బడ్జెట్



కేటాయింపులు సరే... ఖర్చు చేస్తారా..?

- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులేవి..?
- ఆశాలు, అంగన్వాడికి నిరాశే...!
- రైతు హామీలు అమలయ్యేనా..?
- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

నవతెలంగాణ- మిర్యాలగూడ

శాసనసభలో శనివారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంకెల గారడిగానే ఉన్నది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు మించి ఈసారి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు జరుగుతాయా లేదా అని అనుమానాలు తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా అంకెల గారడీతో ప్రజలకు మోసం చేస్తుందని వివిధ రాజకీయ పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. కేటాయింపులు చేయడమే కాకుండా దానిని వెంటనే అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలపైనే దృష్టి పెట్టి దానికి అనుగుణంగా నిధులు కేటాయించినామని చెబుతున్నప్పటికీ అర్హులైన అందరికీ ఆ పథకాలు అందే పరిస్థితి కనిపించడం లేదు. ఆరు గ్యారెంటీల పథకాల్లో కోతపెట్టే ఆలోచనలు నిధులు కేటాయింపులు జరిగినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ప్రభుత్వంలో కీలకమైన పనులు చేస్తూ తమ సమస్యల సాధన తో పాటు వేతనాలు పెంచాలని ఆశాలు, అంగన్వాడిల గురించి ప్రస్తావించకపోవడంతో వారికి నిరాశే మిగిలింది. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రధాన హామీగా ఉన్న రెండు లక్షల రుణమాఫీ ఇంకా కార్యచరణలోనే ఉందని చెప్పడం అన్నదాతలకు సంతృప్తి ఇవ్వలేదు. రైతు భరోసా మూడు ఎకరాలు లోపు వారికి జమ చేయడం మిగిలిన వారు కూడా రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్నడంతో వీరికి పథకం వర్తిస్తుందో లేదో అని సందిగ్ధంలో ఉన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పెండింగ్లో ఉన్న శ్రీశైలం సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకం, ఎస్ఎల్బీసీ, ఎస్సారెస్పీ, మూసీ కాలువ తదితర ప్రాజెక్టుల పెండింగ్ పనులు పూర్తి కోసం ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. మిషన్ భగీరథలో అక్రమాలు వెలికితీస్తామని చెప్పారే తప్ప, ప్రస్తుతం నాగార్జునసాగర్ లో నీటి నిలవ డెడ్ స్టోరేజీ లోకి చేరుకోవడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగు తాగునీటి కష్టాలు ఎదురయ్యాయి. రానున్న వేసవిలో సాగునీటి కష్టాలు ఎలా తీరుస్తారో ప్రస్తావన చేయలేదు. భూగర్భ జలాలను పెంచేందుకు కనీసం నీటి విడుదల చేస్తామని కూడా ప్రకటన చేయలేదు ఈ నేపథ్యంలో వచ్చే వేసవిలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పేటలేదు. ఆసరా పింఛన్ పెంపు విషయంలో స్పష్టమైన ప్రకటన లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని పింఛన్దారులకు నిరాశ కలిగించింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించినప్పటికీ వాటిని క్షేత్రస్థాయిలో అమలు జరుగుతుందో లేదోనని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా అంకెలతోనే సరిపెట్టుకుంటుందని పలువురు విమర్శిస్తున్నారు. కార్పొరేషన్ రుణాలు అందించి పేద మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. తమ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరిట మహిళను పై గొప్పలు చెప్పుకున్నారే తప్ప, ఆటోలు నడుపుకుంటూ ఎంతో మంది జీవనం పొందుతున్న ఆటో కార్మికుల పట్ల బడ్జెట్లో ప్రస్తావించకపోవడం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆటో డ్రైవర్లకు నిరాశ కలిగించింది. ఏదైనా ఏమైనాప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు ఏ మేరకు లబ్ది చేకూరుతుందో చూడాలి.

ఉమ్మడి జిల్లాలో రైతుల వివరాలు

జిల్లా	మొత్తం రైతులు
నల్గొండ	4,86,765
సూర్యాపేట	2,65,764
యాదాద్రి.	2,42,986


ఉమ్మడి జిల్లాలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ

జిల్లా.	ఆశా వర్కర్లు.	అంగన్వాడీలు
నల్గొండ.	1466	2093
సూర్యాపేట	1032	1209
యాదాద్రి	704	901

కేటాయించిన బడ్జెట్ అంకెలను ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ నల్గొండ టౌన్



గత ప్రభుత్వం మాదిరిగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో వెనుకబడిన ప్రాంతాలను విస్మరించినట్లుగా ఉన్నదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై ఉన్న చిత్తశుద్ధి మిగిలిన సమస్యలపై లేదన్నారు. రుణమాఫీ రైతుబంధు రైతు భరోసా ఎప్పటి వరకు ఏ రకంగా అమలు చేస్తారో నిర్దిష్టంగా బడ్జెట్లో పేర్కొనలేదన్నారు. గతంలో మహిళా పొదుపు సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ తో పాటు పావుల వడ్డీ రుణాలు ఎప్పటి వరకు ఇస్తారో కూడా చెప్పలేదన్నారు. ముఖ్యంగా సాగునీటి రంగంలో పెండింగ్లో ఉన్న శ్రీశైలం సొరంగం మార్గాన్ని పూర్తి చేయుటకు ఎక్కువ నిధులు కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3500 గృహ నిర్మాణాలు చేపట్టితే ఇండ్లు లేని నిరుపేదల వరకు ఎప్పటి వరకు పూర్తవుతాయని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి దళిత, గిరిజన, మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ ప్రవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయుటకు ఆరోగ్యశ్రీలో చేర్చాలి. గ్రామీణ పేదలను ఆదుకొనుటకు ప్రభుత్వం తగినన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం .మొత్తంగా బడ్జెట్ను పరిశీలిస్తే రాబడికి పోబడికి తేడా ఉందన్నారు. ఖర్చులకు తగ్గట్లుగా ఆదాయం ఏరకంగా సమకూర్చుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం లాగా అంకెల్లో కేటాయింపులు చేసి ఖర్చులు పెట్టలేదన్నారు. అలా జరగకుండా ఈ ప్రభుత్వం జాగ్రత్త వహించాలని చెప్పారు. నిర్దిష్టంగా బడ్జెట్ను ప్రజాసంక్షేమానికి, ప్రజల అవసరాల తగ్గట్టుగా కేటాయించేందుకు ప్రజలు నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

అన్నదాతలను ఆగం చేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్

- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండటౌన్

రాష్ట్రంలోని అన్నదాతలను ఆగం చేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్ ఉందని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. రైతులకు చాంతాడంత చేస్తామని చెప్పి చెంచాడంత కూడా నిధులు కేటాయించలేదని ధ్వజమెత్తారు. రైతులను ఆగం చేసేలా ఈ బడ్జెట్ ఉంది. రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపరిచింది. రాష్ట్రంలో ప్రజా పాలన అభాసుపాలైంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రతి రోజూ సీఎం ప్రజా దర్బార్ నిర్వహిస్తామన్నారు. వాగ్దాన భంగంతో కాంగ్రెస్ పాలన ప్రారంభమైంది. గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోయారు. అన్నదాతలను ఆగంజేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్ ఉంది. రైతులకు బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు ఉన్నాయి. వ్యవసాయ రంగానికి రూ. 19,746 కోట్లు పెట్టారు. వీటిలో జీతాలకే రూ. 3 వేల కోట్లు పోతాయి. మిగిలిన రూ. 16 వేల కోట్లతో రైతులకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారు..? కోటి 50 లక్షల ఎకరాల భూమికి రైతు భరోసాకే రూ. 22,500 కోట్లు కావాలి. డిసెంబర్ 9న రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ. 40 వేల కోట్లు అవసరం.. కానీ బడ్జెట్‌లో పైసా కేటాయించలేదు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామన్నారు. దీనికి రూ. 15 వేల కోట్లు అవసరం. ఇవన్నీ అమలు చేయాలంటే రూ. 82 వేల కోట్లు కావాలి. బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ. 16 వేల కోట్లు మాత్రమే. కాంగ్రెస్ పార్టీ రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకం- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ -నల్గొండ టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినబడ్జెట్ ప్రజల ఆకాంక్ష ఆశాజనకంగా ఉన్నది ప్రభుత్వం ఇచ్చిన హామీలపై బడ్జెట్లో నిధులు కేటాయించడం సాగునీటి ప్రాజెక్టులకు 28 వేల కోట్ల రూపాయలు కేటాయించడం హర్షణీయంజిల్లాలోని ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతలలోభాగంగాచర్లగూడెంరిజర్వాయర్బ్రాహ్మణ వెళ్ళముల ఉదయ సముద్రం నుసత్వరమే పూర్తి చేస్తేజిల్లాసస్యశ్యామలమతుంది.

గిరిజనులకు ఇచ్చిన హామీలపై గ్యారెంటీ ఇవ్వని బడ్జెట్

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకు గ్యారెంటీ ఇచ్చేవిధంగా బడ్జెట్ లో నిధులు కేటాయింపులు చేయలేదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చివరిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గిరిజనుల జనాభా దామాషా ప్రకారం 15,232 కోట్లు కేటాయించి కేవలం 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి గిరిజనులకు మోసంచేసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రవేశ పెట్టిన 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో గిరిజనుల జనాభా దామాషా ప్రకారం 2వేల కోట్లు తగ్గించి 13,313 కోట్లు కేటాయిచిందని తెలిపారు.ఇందులో గిరిజన సంక్షేమశాఖకు కేవలం 3,903 కోట్లు కేటాయించడం వలనా గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఇటువంటి తరుణంలో గిరిజన సంక్షేమం ,అభివృద్ధికి నిధులు పెంచాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రపు నిధులు కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డిది ఆఫ్ నాలెడ్జ్

- నల్గొండ సభ దద్దరిల్లేలా నిర్వహిస్తాం
- రైతు బంధు డబ్బులు కేసీఆర్ చిహ్నం
- కేసీఆర్ సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ- నల్గొండటౌన్

ఈనెల 13 న నల్లగొండలో జరిగే కేసీఆర్ సభను దద్దరిల్లేలా నిర్వహిస్తామని మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.నల్గొండకృష్ణా జలాల సాధన కోసం ఈనెల 13న నల్గొండలో కేసీఆర్ హాజరయ్యే చలో నల్గొండ బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం పరిశీలించి మాట్లాడారు. ఈ సభకు కేసీఆర్ స్వయంగా హాజరై కాంగ్రెస్ నిర్వాకాన్ని ఎండగడుతారని పేర్కొన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ దుర్భాశలాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి లాంటోడు ఆఫ్ నాలెడ్జ్ వ్యక్తి అని దుయ్య బట్టారు. కేసీఆర్ గుర్తులు చేరిపేస్తామని అంటున్న రేవంత్ రెడ్డి నీచ సంస్కృతి అర్థం అవుతుందన్నారు. నిజంగానే కేసీఆర్ గుర్తులు ఇవాళ మాయమవుతున్నాయని 24 గంటల కరంట్ కేసీఆర్ గుర్తు ఇవాళ 24 గంటల కరంట్ మాయమైందని పేర్కొన్నారు.రైతు బంధు డబ్బులు కేసీఆర్ చిహ్నం.. అది ఇవ్వాళ మాయం చేశారని తెలిపారు.రైతు బంధు డబ్బులు అడిగితే చెప్పుతో కొడతాం అంటున్నా కాంగ్రెస్ వాళ్లు నిరంతర మంచి నీటి సరఫరా కేసీఆర్ గుర్తు ఇవ్వాళ నీళ్ల రావడం లేదని కేసీఆర్ గుర్తు చేరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి దొంగల చేతికి ఇవ్వాళ తెలంగాణ పోయిందని ఇది దౌర్భాగ్యం అన్నారు. కృష్ణా ప్రాజెక్టులను తిరిగి రాష్ట్ర పరిధిలోకి తేకపోతే కాంగ్రెస్ వాళ్ళను గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్,, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, సభ సమన్వయకర్త రవీందర్ సింగ్ ,డాక్టర్ చెరుకు సుధాకర్ పల్లె రవికుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి,తండు సైదులు గౌడ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో రైతు సంఘం నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆరూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటించడం కోసం కార్మిక కర్షకులు అంతా ఐక్యంగా ముందుకు సాగరన్నారు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం ఫలితంగా కార్మికుల హక్కులు కాలరాయపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ బందులో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు చలకాని మల్లయ్య, కోట లింగయ్య, బి శ్రీను, జి లక్ష్మి స్వరూప, యాదయ్య, దేశ గాని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



పల్లె పేరెడ్డికి నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి మేనమామ పల్లె పేరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. శనివారం మండలంలోని శ్రీనివాస్ నగర్లోని కేఎస్‌పి గార్డెన్స్ లో పేరెడ్డి నిర్యాణం నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి, పేరెడ్డి చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కుందూరు వీరకోటి రెడ్డి, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కరీం, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు గడగొజు ఏడుకొండలు, చౌగాని బిక్షం గౌడ్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, రమావత్ వినోద్ నాయక్, బచ్చలకురి శ్రీనివాస్, చిన్నం రమేష్ బాబు, వీరయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతి కృషి చేస్తా

నవ తెలంగాణ-త్రిపురారం

గిరిజనుల అభివృద్ధి కి నిత్యం కృషి చేస్తామని శ్రీ సంతు సేవా లాల్ కృప తో గిరిజనులు అన్ని రంగాల్లో ముందు ఉండాలి అని కోరారు. శని వారం త్రిపు రారం రైతు వేదిక లో అఖిల భారత బంజారా సేవా సంఘం నాగార్జున సాగర్ నియోజక వర్గ అధ్యక్షుడిగా ధనవత్ భాస్కర్ నాయక్ ఎన్నికైన సందర్భంగా ఆయన్ను గిరిజన సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రాం చందర్ నాయక్, బాబు రావు నాయక్, ఎంపీపీ అనుముల పాండ మ్మ, జెడ్పీటీసీ భారతి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, గిరిజన సంఘం సభ్యులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల మహిళల డబ్బు
బ్యాంకులో బలవంతంగా డిపాజిట్ ఎందుకు?

- పావలా వడ్డీ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదు
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పొదుపు సంఘాల మహిళల డబ్బు బ్యాంకుల్లో బలవంతంగా డిపాజిట్ ఎందుకు చేయిస్తున్నారని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రశ్నించారు. పొదుపు సంఘాల మహిళల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం చేనబోయిన జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు పైసా పైసా కూడబెట్టి దినదినం అభివృద్ధి చెందాలని ప్రయత్నాలు చేస్తుంటే బ్యాంకులో బలవంతంగా డిపాజిట్లు చేయించడం ఏమిటన్నారు. వెంటనే డిపాజిట్లు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వకపోగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని అన్నారు. మహిళలను లక్షాధికారులను చేస్తామన్న ప్రభుత్వాలు పొదుపు సంఘ మహిళల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. పొదుపు మహిళల పిల్లలకు స్కాలర్షిప్స్ సౌకర్యం గతంలో ఇచ్చేదని నేడు అది లేదని వెంటనే స్కాలర్షిప్ మంజూరు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సమభావన సంఘాలకు బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొల్పారని మంచి నీరైన దొరకడం లేదు కానీ బ్రాండ్ విస్కీలు దొరుకుతున్నాయని అన్నారు . జిల్లా వ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచి బెల్ట్ షాపులు రద్దు అయ్యేవరకు పోరాడతామన్నారు. మునుగోడు తరహాలో బెల్ట్ షాపులను రద్దు చేయాలని, ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ , జిల్లా ఆఫీసు బేరర్స్ తుమ్మల పద్మ భూతం అరుణ కుమారి పాదురి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు చనగని సైదామ్మ గోలి వెంకటమ్మ ఎండి సుల్తానా.తంగెళ్ళ నాగమణి, బూరుగు కృష్ణవేణి కడకంచి అందాలు, తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న జాజాల

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

తెలంగాణ ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్ సోషల్ ప్రిస్టేజెస్ అవార్డ్స్ పేరిట వివిధ రంగాలలో రాణిస్తున్న వారిని గుర్తించి ప్రతి సంవత్సరం అవార్డులను అందజేస్తుంది. 2024 పురస్కారానికి సంబంధించి మీడియా విభాగంలో నల్గొండ పట్టణ కేంద్రానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ జాజాల కృష్ణ "బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు" కి ఎంపికయ్యారు.శనివారం ఈ అవార్డును హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి, ఆ సంస్థ ప్రతినిధులు అధ్యక్షులు డా.ఆలూరి విల్సన్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈసందర్భంగా అవార్డు గ్రహీత జాజాల కృష్ణ మాట్లాడుతూ ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ పాత్రికేయ రంగంలో తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆ సంస్థ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ చేతగాని తనం వల్లే కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత

- రాజకీయాల కోసం కాదు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

కాంగ్రెస్ చేతగాని తనం వల్లే శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల నల్గొండ జిల్లా ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చలో నల్గొండ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించిందన్నారు.2021లో కేంద్రం గెజిట్ ఇచ్చి ఒత్తిడి తీసుకొచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు ఇచ్చేందుకు ఒప్పుకోలేదన్నారు. రాజకీయాల కోసం మాట్లాడడం కాదు, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని మేధావులు మౌనం వీడాలన్నారు. ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తప్పుదోవ పట్టిస్తుందన్నారు. చుక్క నీరు తీసుకోవాలన్నా కృష్ణా బోర్డు అనుమతి తప్పనిసరి అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు కట్టబెట్టిన పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మంతో పాటు రాష్ట్ర ప్రజలకు ఇచ్చే బహుమానం ఇదేనా అని ప్రశ్నించారు. చలో నల్లగొండ సభకు నియోజకవర్గం నుంచి 10 వేల మంది పైగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో బహిరంగ సభ ఇన్‌ఛార్జి పన్యాల భూపతి రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,వాడిత్య రమేష్,హన్మంత్ వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్లు ముక్కమల్ల బాలయ్య, తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, బిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, లోకసాని తీర్పతయ్య, వెలుగురి వల్లపు రెడ్డి, రాజినేని వెంకటేశ్వర రావు, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, ఏర్పుల గోవింద్ యాదవ్, దొండేటి మల్లా రెడ్డి,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, గోపిడి కిష్టారెడ్డి, యసాని రాజవర్ధన్ రెడ్డి,మాస భాస్కర్,రమావత్ మోహన్ కృష్ణ,ఉజ్జిని నరేందర్ రావు,పేర్వాల జంగా రెడ్డి, మాధవరం జనార్ధన్ రావు, రమావత్ రమేష్, అరేకంటి రాములు,మునగాల అంజి రెడ్డి, రేటినేని ముత్యపు రావు, కేతావత్ శంకర్ నాయక్, గోసుల అనంతగిరి, భగవంతు రావు,వేముల రాజు, ఎర్ర కృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఎస్సైగా రామ్మూర్తి

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



నూతన ఎస్సైగా ఎం. రామ్మూర్తి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. ఆయన నల్లగొండ పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కొండమల్లేపల్లి కి వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్సై వీరబాబు పెద్దవూర మండలానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు.

దళిత మహిళపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను

నవతెలంగాణ - నిడమనూరు



కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో జరిగిన దళిత మహిళపై దాడిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శనివారం మండల కేంద్రం లో ఆయన విలేకులతో మాట్లాడారు. ఒక దళిత మహిళను విచక్షణారహితంగా దాడి చేసి మానవత్వం మరిచి బహిరంగంగా వివస్త్రను చేసి స్తంభానికి కట్టేయడం దారుణమని అన్నారు. సమాజంలో దళితులపైన నేటికి చిన్న చూపు ఉందని దళిత మహిళ కావటం వల్లనే ఆమెపై దాడికి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని అదే వేరే కులం వారై ఉంటే ఇలాంటి సంఘటనలకు పాల్పడేవారా అని ఆయన ప్రశ్నించారు. దళిత మహిళను వివస్త్ర ను చేసి స్తంభానికి కట్టేసి దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబాని ప్రభుత్వం ఆదుకొని రక్షణ కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, మేకల వెంకన్న, కొమ్ము జీవన్ రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దోరేపల్లి సత్యం మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ,సోమారం గ్రామ ఆ పార్టీ శాఖ కార్యదర్శి దోరేపల్లి సత్యం (65) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రజెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ మండల కార్యదర్శి సిరికొండ శీను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు చలసాని అప్పారావు, వల్లంశట్ల ప్రవీణ్, సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ వాడపల్లి నగేష్ ,తదితరులు ఉన్నారు.

మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు బీజేపీ కుట్ర

నవతెలంగాణ-గరిడేపల్లి



కేంద్రంలో ఉన్న బిజెపి మనువాద రాజ్యాంగాన్ని అమలుపరిచేందుకు కుట్ర చేస్తుందని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.యాకుబ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హమాలి సంఘం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి కేవలం తమ స్వార్థపూరిత రాజకీయాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదన్నారు. మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుంటే పేద మధ్య తరగతి ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే తమకేమీ పట్టం నట్టు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ట సోమయ్య అనంత వెంకటేశ్వర్లు నాగరాజు ముత్యాలు శ్రీనివాస్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- 17న గ్రామ సభలు చేపట్టాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో విశ్వకర్మ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విశ్వ కర్మ పథకం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామీణ ప్రాంతంలో ఈ పథకాన్ని ఎక్కువగా తీసుకెళ్లాలని ఆదిశగా ఈ నెల 17 న గ్రామ సభలు ఏర్పాటు చేసి పథకం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులు, అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం విశ్వ కర్మ పథకం గత 17 సెప్టెంబర్ 2023న ప్రారంభించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏ కులస్తులైన చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు అర్హులని, ఇంట్లో ఉద్యోగం ఉన్నవారు అర్హులుకారని అలాగే ఒకే ఇంట్లో ఇద్దరికి పథకం వర్తించదని సూచించారు. లబ్దిదారులకు శిక్షణ తదుపరి చేస్తున్న వృత్తికి సబంధించి నైపుణ్యతను పెంచే శిక్షణ తో పాటు ఉచితంగా పనిముట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. తదుపరి లబ్దిదారులకు బ్యాంకు ల నుండి రికవరీ పద్దతిలో రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో బ్యాంక్ అధికారులు రుణాలు అందించేందుకు ముందుకు రావాలని అన్నారు. విశ్వ కర్మ పథకంలో కేంద్ర ప్రభుత్వం 18 రకాల అంశాలకు సంబంధించిన పనులు అనగా వడ్రంగులు, పడవల తయారీ దారులు, ఆయుధ కవచ తయారీదారులు, కమ్మరులు,సుత్తి, ఇంకా పరికరాల తయారీదారులు, తాళాల తయారీ దారులు, బంగారం పనిచేసే వారు, కుమ్మరులు, శిల్పులు, చర్మకారులు పదరక్షల తయారీ దారులు, తపి పని దారులు, గంప/చాపలు/చీపురులు తయారు చేసేవారు, కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువులను చేసే వారు, క్షురకులు,పూల మాలలు అల్లే వారు, రజకులు, దర్జీలు, చేపల వలలు తయారు చేసే వారు అర్హులని అన్నారు. గ్రామీణ, పట్టణ పేద చేతి వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఇప్పటివరకు 3916 దరఖాస్తులు అందాయని, దరఖాస్తు చేయదలచిన వారు సిఎస్‌సి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం అవగాహన కొరకు నియమించిన అధికారులు, కమిటీ సభ్యులు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సి.ఈ ఓ సురేష్, జి.ఎం పరిశ్రమలు తిరుపతయ్య, డి.పి.ఓ యాదయ్య, ఎల్.డి.ఎం బాపూజీ, కమిటీ సభ్యులు బోబ్బా బాగ్యా రెడ్డి, సలిగేంటి వీరెందర్, అక్కిరాజు యస్వంత్, ఏ. ఎం.శ్రీచరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణ సమర్థవంతంగా ఇవ్వాలి : కలెక్టర్

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి సమర్థవంతంగా శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావ్వివకుండా సమర్ధవంతంగా శిక్షణ అందించాలని అలాగే మాక్ పోల్ శిక్షణ ను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని నియోజక వర్గాల్లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో శిక్షణను అందించాలని అన్నారు. ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా నిర్వహణ సిబ్బంది శిక్షణ పైనే ఆధారపడి ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర అవార్డు పొందడం జరిగిందని,ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలు సూర్యాపేట జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించటానికి సహకరించిన ఎస్ ఎల్ ఎం టి, డి ఎల్ ఎం టి, ఎ ఎల్ ఎం టి ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎల్ ఎం టి రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డిఎల్ఎంటి, ఎఎల్ఎంటి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు లాగా కేటాయింపులే కాకుండా వాటిని క్రమ పద్ధతిలో ఖర్చు చేయాలన్నారు. అంకెల గారడి కాకుండా అన్ని వర్గాలకు బడ్జెట్ లో ప్రాధాన్యత క్రమంలో కేటాయింపులు చేయాలన్నారు. రైతులకు కొంత ఊరట కల్పించిన,భవిష్యత్తులో రైతుబంధు కు నిధులు ఏ విధంగా సమకూరుస్తారో బడ్జెట్ స్పష్టత ఇవ్వలేదన్నారు. బడ్జెట్ లో పేద, మధ్యతరగతి ప్రజలకుఅధిక ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈ బడ్జెట్ మిశ్రమ ఫలితాలు ఇస్తుంది తప్ప పూర్తిస్థాయిలో మెజార్టీ ప్రజలకు ఉపయోగం లేదన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట



అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు విమర్శించారు. గ్రామీణ పేదల విద్యవైద్యానికి, వారి సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పేదల సొంత ఇంటి కలయిన ఇంటి నిర్మాణానికి కేటాయింపులు సరిగా లేవన్నారు. పేదరిక నిర్మూలన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే చర్యలుగురించి స్పష్టంగా పేర్కొనలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు కొన్ని వర్గాలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇచ్చారు తప్ప అన్ని వర్గాలను పూర్తిస్థాయిలో విస్మరించే విధంగా బడ్జెట్ రూపొందించారని విమర్శించారు. ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్నారు.

కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

- మున్సిపాలిటీలో కొలువుదీరిన కొత్త చైర్‌పర్సన్; వైస్ చైర్మెన్

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావు ను మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ ఆర్డిఓ ఆర్ సూర్యనారాయణ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లకు నియామక పత్రాలు అందజేశారు. చైర్ పర్సన్ గా సామినేని ప్రమీల వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావులతో ఆర్డీవో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు తమను ఎన్నుకున్నా కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లకు పూలమాలలు శాలువులతో ఘనంగా అభినందించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలో నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-కోదాడరూరల్

బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న చలో నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,ఎమ్మెల్సీ రవీంద్రరావు లు అన్నారు. శనివారం పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 13న చలో నల్గొండకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్ లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని భావిస్తూ.. కేఆర్ఎంబికి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేఖ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో చలో నల్గొండ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గ నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. మన నీళ్ల కోసం మన హక్కుల కోసం మనందరం కలిసి కెసిఆర్ నాయకత్వంలో పోరాడుదాం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , పార్టీ నాయకులు , గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని స్థాయిల పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

16న సమ్మెకు జీపీ కార్మికుల మద్దతు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్తంగా జరుగు పారిశ్రామిక గ్రామీణ సమ్మెలో జీపి కార్మికులు మరియు ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ఇచ్చి సమ్మెలో పాల్గొంటున్నారని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం పంచాయితీ కార్మికులతో మాట్లాడుతూ 2023 ఎన్నికల ముందు నాడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కనీస వేతనం నెలకు రూ.21వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని మరీ ఇప్పుడు గ్రామ పంచాయితీ కార్మికులు కోరుకున్న ప్రభుత్వమే అధికారంలోకి వచ్చిందనీ వెంటనే ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో పెండింగ్ వేతనాలు విడుదల చేసి, కనీస వేతనాలు ఇవ్వాలని నెమ్మాది అన్నారు. గత ప్రభుత్వము గ్రామ పంచాయితీ కార్మికుల పట్ల ఉదాసీనంగా ఉందని ఇప్పుడు ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్మికులు మట్టయ్య, లింగమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రలో ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ఎన్నడూ లేదు

- తిరోగమన బడ్జెట్,
- ఆరు గ్యారెంటీలను అటకెక్కించేలా బడ్జెట్ ఉంది
- అలీబాబా 40 దొంగలులా రేవంత్ బ్యాచ్ వచ్చి పడ్డారు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరోగమనం బడ్జెట్ అని 6 గ్యారంటీలను అటకెక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంట జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుండి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసిఆర్ చెప్పడం జరిగిందని తెలిపారు. రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు. ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు ప్రవేశ పెట్టలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ గెలుపును బుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను, యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ప్రస్తావనే బడ్జెట్లో తీసుకు రాలేదన్నారు. రైతు బందు15000 చేస్తామని, అన్ని పంటలకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వారి పై ప్రేమ తో పెట్టలేదని వారి పర్సులు కొట్టేయడం కోసమే అని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈరోజు నిజమయ్యాయని ఆరోపించారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బడ్జెట్లో కేటాయింపులు చేయలేదని అన్నారు. ఏ పథకమైన బడ్జెట్లో ప్రవేశపెడితేనే వస్తాయని ఆటోవాలాలకు ఇస్తామన్న 12000 ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించే విధంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. దళితులు ,గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవని విమర్శించారు. ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. అలీబాబా 40 దొంగల్లా రేవంత్ బ్యాచ్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. గృహ జ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ రంగ సంస్థల ద్వార పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. గృహ జ్యోతి పథకానికి కేటాయించిన బడ్జెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవు అన్నారు. ఇంత దగా ,మోస పూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు. తెలివి లేక అయినా లేదా మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వం పట్ల తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త గా ఉండాలని కోరారు. గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలు పై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

యే గడ్డకు పోయినా గట్టెక్కలేరు...

రాష్ట్ర ప్రయోజనాల కోసం కృష్ణాజలా లపై హక్కును కాపాడుకోవాలన్న సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం మెడి గడ్డ కాదు కదా యే గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబి లో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారన్నారు. సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటన్నారు. కృష్ణా జలాల విషయంలో ఎందుకు ఈ రోజు వరకు కేంద్రాన్ని అడగడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ దొంగతనాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామని తెలిపారు. నల్లగొండలో సభ పెడితే ఎందుకు భయపడుతున్నారో భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాలేశ్వరం కు పోతే కృష్ణా జలాల హక్కులు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. పంచాయతీ కృష్ణా జిల్లాలో అయితే గోదావరి కి పోవడం ప్రజలు డైవర్ట్ చేయడం కోసమే అన్నారు. కాంగ్రెస్ దొంగ వేషాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు. కృష్ణ నీటి విషయంలో కాంగ్రెస్ నేతలు దొరికిన దొంగలుగా అభివర్ణించారు. కృష్ణ అప్పులను కాపాడుకుంటే రైతులు వెంటపడి తరుముతారన్నారు.

ఓటుకు నోటు కేసు విచారణ సజావుగా సాగాలనే మధ్యప్రదేశ్ బదిలీ కోరాం...

ఓటుకు నోటు కేసు విషయంలో ముఖ్యమంత్రి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని జగదీష్ రెడ్డి ఆరోపించారు. గతంలో విచారణ కొనసాగకుండా ఆపే ప్రయత్నం చేశారని, అధికారంలోకి రాగానే విచారణ కు తొందరపెట్టి తప్పించుకునీ బయటపడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిందితుడు అధికారంలో ఉంటే విచారణ సజావుగా సాగదన్నారు. అందుకే పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీమ్ ను ఆశ్రయించామని అన్నారు. అన్ని వ్యవస్థలు ప్రభుత్వం కంట్రోల్ లో ఉంటే సాక్ష్యాలు ప్రభావితం ప్రలోభాలకు కూడా అయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా జయలలిత విషయం లో కూడా ఇదేవిధంగా జరిగిందన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-చివ్వేంల



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బనోత్ వినోద్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8% మాత్రమే కేటాయించిందని తెలిపారు. విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2,296 కోట్లు విద్యారంగానికి పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది ఇది చాలా తక్కువ గత విద్యారంగ బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 1.31 శాతం మాత్రమే పెంచారని తెలిపారు.. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని అన్నారు . గురుకులాలు నిర్మాణం కోసం 1546కోట్లు కూడా సరిపోవని పేర్కొన్నారు.ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదని తెలిపారు. లేకపోతే విద్యార్థులను కలుపుకుని జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునికి డ్రైవర్ల సమ్మె నోటీసు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16వ తేదీన జరిగే కార్మికుల సమ్మెకు సహకరించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావుకు శనివారం టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి సమ్మె నోటీసు రైస్ మిల్లు కార్మికుల పక్షాన మిల్లు డ్రైవర్లతో కలిసి ఇచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించిందని ఆ జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను అమ్మడం ఆపాలన్నారు ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న చల్లా వంశీ నాగరాజు రమేష్ లోకేష్ లు పాల్గొన్నారు.

కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు సమక్షంలో సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాయం పట్టాభి రెడ్డి, ఉపాధ్యక్షులు వేనేపల్లి సత్యనారాయణ, కార్యదర్శి బొల్లు రాంబాబు, జాయింట్ కార్యదర్శి చింతలపాటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా పసుపులేటి నాగేశ్వరరావు, ఓరుగంటి రవి, పాశం నాగిరెడ్డి, గుండపునేని వేణుగోపాలరావు, కారుమంచి సత్యనారాయణ,జి రాబిన్, వంశీకృష్ణ లను ఎన్నికల అధికారి, అడ్వకేట్ ఎస్ రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోదాడ పబ్లిక్ క్లబ్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, వంగవీటి రామారావు, రావెళ్ల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగారం



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సిగ సాహితి పేరు మీద మంజూరైన లక్ష 25 వేల రూపాయలు ఎల్ఓసి చెక్కులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదల పాలిట వరమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి నాతి అశోక్ సిగ లోకేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరికాదు

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరికాదని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది కాని 22389 కోట్లు మాత్రమే కేటాయించిందని, పేర్కొన్నారు. నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుందని, బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు.

కోదాడ వాసికి గ్రూప్4 లో రాష్ట్ర స్థాయి లో 192 వ ర్యాంకు

- జిల్లా స్థాయి లో 6వ ర్యాంకు...

నవతెలంగాణ-కోదాడరూరల్



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్ ఫోర్ ఫలితాల్లో కోదాడకు చెందిన వస్కుల ప్రద్యుమ్న కు రాష్ట్ర స్థాయిలో 192 వ ర్యాంకు , జిల్లా స్థాయిలో ఆరవ ర్యాంకు సాధించి జిల్లాకు వన్నెతెచ్చాడు. ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేసిన ప్రద్యుమ్న గ్రూప్ వన్ పరీక్ష ప్రిలిమ్స్ రెండు సార్లు ఉత్తీర్ణుడయ్యాడు ఈ క్రమంలోనే అతను గ్రూప్4 పరీక్ష రాయగ అత్యుత్తమ ప్రతిభతో ఈ ర్యాంకుసాధించాడు.ఈ సంవత్సరం జరిగినటువంటి పోలీస్ సెలక్షన్స్ లో సివిల్ కానిస్టేబుల్ గా సూర్యాపేట జిల్లాలో ఎంపికయ్యాడు .ప్రద్యుమ్న తండ్రి రామారావు కోదాడ మండల విద్యాశాఖలో మండల నోడల్ అధికారిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రద్యుమ్న పలువురు అభినందించారు.

వికలాంగులు రూ.15 లక్షలు రాయితీతో రుణాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-చివ్వేంల

వికలాంగులు స్వయం ఉపాధితో బతికేందుకు 15 లక్షల వరకు 100% రాయితీతో ముఖ్యమంత్రి ప్రభుత్వం బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు. శనివారం గుంపుల గ్రామంలో వికలాంగుడు మున్న మధు యాదవ్ భవాని దంపతులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ తనవి కిరాణా షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. పుట్టుకతోనే శారీరక వికలాంగుడిగా ఉండి ఎన్నో కష్టనష్టాలు అనుభవించి ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పైనే ఆధారపడి జీవనం వెళ్లదీస్తున్న మున్న మధు యాదవ్ స్వశక్తితో బతికేందుకు నూతనంగా కిరాణా షాపును ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి ఈదయ్య బాబు , షేక్ రఫీ, మద్దెల రవీందర్ కుమార్, మున్న కవలమ్మ మున్న కాశయ్య ,మున్న అశ్విని తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సేవాలాల్ జయంతిన సెలవు ప్రకటించాలని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి అజయ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే శ్రీ సంత్ సేవాలాల్ జయంతిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, మరియు అన్ని ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న బంజారా ఉద్యోగులకు ఒక రోజు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమలో ఆ సంఘం సభ్యులు కృష్ణ సందీప్, మనోజ్, సంధ్య, శివకుమార్, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షునిగా బాలకృష్ణ

నవతెలంగాణ-నాగారం

ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణ ను ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్, మహిళా విభాగం అధ్యక్షులు శరణ్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్మదా రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్ బిజినపల్లి మండల అధ్యక్షులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

బంజారా ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా భూక్య లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా లకావత్ రామ్దన్ నాయక్, ఉపాధ్యక్షులుగా బింజా నాయక్, హీరు లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ధరావత్ మంగ్య నాయక్, ప్రధాన కార్యదర్శి అజయ్ నాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాలోత్ దారాసింగ్ నాయక్ తో పాటు తిరుమలగిరి మండల నాయకులు వెంకట నాయక్, భాస్కర్ నాయక్, జగన్ నాయక్, నాగు నాయక్, దరావత్ జమ్మిలాల్ కృష్ణ నాయక్ తదితరులు హాజరై నూతన కమిటీ ఎన్నుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

తమ్మినేనిని కలిసిన సీపీఐ(ఎం) జిల్లా నాయకులు



నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అనారోగ్యం నుండి కోలుకొని హైదరాబాద్‌లో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా యాదాద్రి భువనగిరి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, భట్టుపల్లి అనురాధ వారిని కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

స్వామినాథన్‌కు నిజమైన నివాళి అదే



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామి నాథన్‌కు భారతరత్న ఇవ్వడం సంతోషమే కానీ స్వామినాథన్ కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చేసే చట్టం అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అని వారు అన్నారు. వీరితోపాటు కార్యక్రమంలో కార్మిక సంఘం, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు రామ్ రెడ్డి, బాల మల్లేష్, సత్తిరెడ్డి పెద్దిరెడ్డి, వెంకట్రెడ్డి, యాదయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-చౌటుప్పల్

బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో ఈ నెల 16న సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయు, బీఆర్‌టీయు, ఏఐటీయుసీ కార్మిక సంఘాల జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.డి.పాషా అధ్యక్షతన రౌండ్ టేబుల్



సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాలతోపాటు రైతు, వ్యవసాయ కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు గంగదేవి సైదులు, బొజ్జ బాలయ్య, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బోయ యాదయ్య, బీఆర్‌టీయు నాయకులు తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, శివ, పిట్టల శంకర్, ఏఐటీయుసీ నాయకులు పాపగల్ల శంకర్ పాల్గొన్నారు.



కార్మిక హక్కులు సాధించుకుందాం

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఈ నెల 16న జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెతో కార్మిక హక్కులు సాధించుకుందామని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన ట్రాలీ ఆటో యూనియన్స్ సమావేశాల్లో సమ్మె ప్రచార వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వలన దేశానికి ఏమి ఒరగ లేదన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన మోడీ వాటిని ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. ఫిబ్రవరి16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో అత్యధిక మంది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జనిగల నరసింహ, గంగాదేవి బిక్షపతి,రైతు సంఘం నాయకులు బొడ్డుపల్లి లాలయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు వలిగొండ యాదయ్య ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు వడ్డేపల్లి రాములు, రాపోలు బిక్షం, ఎండి అబ్బు, యాదయ్య పాల్గొన్నారు.

మూలమలుపులు ప్రమాదాలకు పిలుపులు

నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలోని రంగాపురం నుండి రామలింగపల్లి, తూముకుంట వెళ్లే రోడ్డు మూలమలుపులు చాలా ప్రమాదకరంగా మారాయి. మలుపు రోడ్లవద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ తరచూ ప్రమాదాలకు గురౌతున్నారు. ఈ మలుపుల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులను వినిపించిన పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఇటీవలే రామలింగపల్లి గ్రామపంచాయతీ వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో డీసీఎం అదుపుతప్పి ఇంటి గోడను ఢీ కొట్టింది. ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో గండం గట్టెక్కింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసులు

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు కూడా సమ్మెలో చేస్తున్నట్టు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మాయ ఇష ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు సమ్మెనోటీస్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాయ ఇష మాట్లాడుతూ దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులకు పర్మిట్ చేయాలని కనీస వేతనము రూ. 26,000 నిర్ణయించాలన్నారు. ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటారని కమిషనర్‌కి తెలియజేశారు. నోటీస్ అందజేసిన వారిలో పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య, పిసికే సంతోష్ ఉన్నారు.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-వలిగొండరూరల్

నేడు మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. మండలంలోని సంగెం, నాగారం, లోతుకుంట, నర్సాయిగూడెం, అరురు, మత్స్యగిరి గుట్ట వద్ద, వేములకొండ, ఎం తుర్కపల్లి, రెడ్ల రేపాక, టేకుల సోమారంలో గ్రామాలలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, గోకారం గ్రామంలో ఎమ్మెల్సీ సిడిపి నిధులు రూ.13 లక్షల 50 వేలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంబోత్సవంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యమాల ద్వారానే అబ్బయ్య అశయాలు నెరవేరుస్తాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సుక్క అబ్బయ్య ఆశయాలను ప్రజా ఉద్యమాల ద్వారానే నెరవేరుస్తామని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పుట్టపాక గ్రామంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన సుక్క అబ్బయ్య 25వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సుక్క అబ్బయ్య నారాయణపురం, మునుగోడు మండలాల్లో పార్టీ నిర్మాణం కోసం ఎంత కృషి చేశాడన్నారు. ఆయన ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరవదన్నారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అప్పిడి నర్సిరెడ్డి,పిట్ట రాములు,గాజుల అంజయ్య, వంకర్ల యాదయ్య,శివశెట్టి లాలయ్య, కేసిరెడ్డి యాదవ రెడ్డి,కొంగరి మారయ్య,కొత్త శ్రీకాంత్ లువురు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

చలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఈనెల 13న మాజీ సీఎం కేసీఆర్ తలపెట్టిన ఛలో నల్లగొండ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని భువనగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు రామకృష్ణారావు కోరారు. శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రామకృష్ణారావు హాజరై మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వానికి నీటి ప్రాజెక్టులపై సరియైన అవగాహన లేదని రాష్ట్ర ప్రభుత్వం కృష్ణానది ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేందుకు సిద్ధంగా ఉందని తద్వారా తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి యాదాద్రి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి , జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , జిట్టా బాలకృష్ణ రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ వైస్ చైర్మన్ లింగస్వామి సింగల్ విండో చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి సామ రవీందర్ రెడ్డి సర్పంచులు వార్డు సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని తొలగించాలని వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండల పరిధిలోని మాసాయిపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత విధులు సక్రమంగా నిర్వహించడం లేదంటూ ఆమెను తొలగించాలని గ్రామస్తులు ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కార్యదర్శి సరిగా విధులు నిర్వర్తించడం లేదని, సమయపాలన పాటించకుండా, ప్రజల పట్ల అమర్యాదగా మాట్లాడుతున్నారంటూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో జారీ చేయడంలేదని ఆరోపించారు. వినతిని అందించిన వారిలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ యాకూబ్, సుంచు వినోద్ పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష ఏర్పాట్లను సమీక్షించిన అదనపు కలెక్టరు ఏ. భాస్కరరావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



నేడు (ఫిబ్రవరి11న) నిర్వహించబడే సాంఘిక సంక్షేమ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం తన ఛాంబర్‌లో రీజనల్ కోఆర్డినేటరు శ్రీరాం శ్రీనివాస్, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో పరీక్షా ఏర్పాట్లను సమీక్షిస్తూ రేపు ఎస్సి, ఎస్టి, బిసి, జనరల్ గురుకులాలకు సంబంధించి ఇంగ్లీషు మీడియం ఐదవ తరగతిలో చేరేందుకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో ఏడు ప్రవేశ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్ష సక్రమ నిర్వహణకు సిట్టింగ్ స్క్వాడ్ను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులకు తగిన సిటింగ్ ఏర్పాట్లు, విద్యుత్ లైట్లు, త్రాగునీటి వసతి, వైద్య సదుపాయం, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్ కె పార్థసింహ్మారెడ్డి ఉన్నారు.

పోచంపల్లి ఎస్సైగా భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి ఎస్సైగా కంచర్ల భాస్కర్ రెడ్డి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, చట్టాన్ని ఎవరు అతిక్రమించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో నల్గొండ రూరల్ ఎస్సైగా పనిచేసిన కంచర్ల భాస్కర్ రెడ్డి బదిలీపై నేడు పోచంపల్లి ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై విక్రం రెడ్డి రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఈ నెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సునీత నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజన హక్కుల కోసం పోరాడిన గిరిజనుల ఆరాధ్య సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడం గిరిజనుల విజయమని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించడానికి కృషిచేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య డాక్టర్ రామచంద్రనాయక్ ధన్యవాదాలు తెలిపారు.

కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని లోతుకుంటలో ఆదర్శ పాఠశాల, కస్తూరిబా



బాలికల పాఠశాలలలో విద్యార్థులకు శనివారం కుష్టు వ్యాధిపై వైద్యాధికారి జ్యోతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయో, ఎలాంటి మచ్చలు ఏర్పడిన వెంటనే వైద్యుల సలహాలు తీసుకొని మందులు వాడవలిసిన పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, దుర్గా, హెల్త్ అసిస్టెంట్‌లు శోభారాణి, సత్తయ్య, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని కొయ్యలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా మారిపోయి అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కె.సురేందర్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులను అభినందించారు. సీఎం పాత్రదారుడు యశ్వల్‌కు బెస్ట్ అవార్డు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ వర్కాల రఘురామ్ గ్రామపెద్దలు జెల్లా వెంకటేశ్వర్లు బహుమతుల దాత తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పతకంలో 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ పొందుటకు గాను ఇంటి యాజమానులు ఈ క్రింది పత్రాలను మీ ఇంటికి కరెంటుబిల్లు రీడింగు కొట్టడానికి వచ్చిన తమ సిబ్బందికి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్/ ఆహార భద్రత కార్డు. ప్రజాపాలన దరఖాస్తు రసీదు, సెల్ ఫోన్ నెంబర్, అందించి నమోదు చేయించుకోవాలని పట్టణ విద్యుత్తు సిబ్బంది శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నమాత్తుపల్లి గ్రామంలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాలను విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారామ, తాజా మాజీ ఉప సర్పంచ్ పబ్బతి రాములు, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ జంగయ్య యాదవ్, ఎస్ఎంసి చైర్మన్ రఘుపతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందారని సీఐ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో సాయంత్రం 6:30 సమయంలో గుర్తుతెలియని వ్యక్తి స్పృహ తప్పి పడిపోయి ఉండగా విధుల్లో ఉన్న రంగారావు హెడ్ కానిస్టేబుల్ గమనించి 108కు ఫోన్ చేసి భువనగిరి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇట్టి వ్యక్తికి చికిత్స అందిస్తుండగా సుమారు రాత్రి 09:30 సమయంలో మరణించాడు. శవ పరీక్ష నిమిత్తం ఇట్టి మృతదేహాన్ని భువనగిరి జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. ఇట్టి వ్యక్తికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ 8712662806కి ఫోన్ చేసి సమాచారం తెలపాలన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలి

- కలెక్టర్ జెండగే హనుమంతు కొడింబా
- జీనియస్ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదువులో రాణించినప్పుడే సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ జండగే హన్మంతు కొండిబ అన్నారు. శనివారం స్థానిక జీనియస్ హైస్కూల్ 12 వసంతాలు పూర్తి చేసుకున్న సంధ్బంగా అంగరంగ వైభవంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కాలెక్టర్ పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమ చదువులను దేశ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అహ్వానితులుగా హాజరైన జిల్లా విద్యా శాఖాధికారి కే. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా విద్యనభ్యసించి 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్



డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడారు. గత 12 ఏండ్లుగా విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుంచుతున్న ఏకైక విద్యా సంస్థ జీనియస్ అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్ చైర్మెన్, తోట శ్రీధర్ ట్రెజరర్ మరియు ఇతర డైరెక్టర్లు, నాగ వర్ధన్ రెడ్డి, జీనియస్ అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీని తరలిస్తే ఉద్యమిస్తాం

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్‌ను కొడంగల్‌కు తరలించే ప్రయత్నం మానుకోకుంటే బీఆర్ఎస్ పార్టీ అఖిలపక్షంతో కలిసి ఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతేడాది మెడికల్ కాలేజీ రూ.183 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు అనుమతించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు ఈ మెడికల్ కాలేజీని తరలించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇక్కడి ప్రజలకు అన్యాయం చేస్తున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు సమాధానం చెప్పాలన్నారు. వైద్య కళాశాలను కొడంగల్‌కు తరలిస్తే అఖిలపక్షాలతో విద్యార్థులు ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చిన నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు సహించారన్నారు.

అడుగంటిపోతున్న భూగర్భ జలాలు.. ఎండిపోతున్న పంటలు

- పశువులకు మేతగా మారుతున్న వరిచేలు

నవతెలంగాణ-రామన్నపేట

వ్యయ ప్రయాసలతో కూడినదే వ్యవసాయం.. ఎంత వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు సాగుచేసినా నీరు లేకపోతే అంతా వృథానే.. మొన్నటి వాన కాలంలో వర్షాలు సమృద్ధిగా పడకపోవడంతో చెరువు, కుంటల్లోకి నీరు చేరలేదు. దీంతో భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయాయి. దీంతో ఈ ఎండాకాలం పంటల సాగు కత్తి మీది సాములాగే తయారయింది. నాన్ ఆయకట్టు ప్రాంతంలోని గ్రామాల్లోని రైతులు అందుబాటులో ఉన్న నీటితోనే ఈ ఎండాకాలం వరి సాగు మొదలుపెట్టారు. ఎండలు ముదురుతున్న కొద్ది భూగర్భ జలం మరింత పాతాల్లోనికి చేరి అడుగంటడంతో అనేక గ్రామాలలో బోరు బావులు నీరు అందించకపోవడంతో చిరు పొట్ట దశలో ఉన్న వరి చెల్లు నీరు అందక ఎండిపోతున్నాయి. కొన్ని వరి చేళ్లు నెర్రెలు పారాయి. మండలంలోని జనంపల్లి గ్రామంలో నీరు అందక ఎండిపోయిన వరి పంట పొలంలో పశువులు మేస్తూ కనిపించాయి. ఈసారి పెట్టుబడులు చేతికందే పరిస్థితి కనిపించడం లేదు. కళ్ళముందే చిరు పొట్ట దశలో ఉన్న వరి సెల్లు ఎండిపోతుండడంతో రైతుల కంట కన్నీరు ఆగడం లేదు.



ఆశలు ఏమీ లేవు: పండగ రాజమల్లు- రైతు

బోరు బావులు పూర్తిగా ఎండిపోవడంతో ఆశ ఏమీ లేకుండా పోయింది. అందుకే చిరు పొట్ట దశలో ఉన్న వరి చేనులో పశువులను మేపాల్సిన పరిస్థితి వచ్చింది. మొన్న వానాకాలం రెండున్నర ఎకరాలు సాగుచేసిన, ఈ ఎండాకాలం రెండెకరాలు వరి సాగు మొదలుపెట్టిన దున్నకాల సమయంలో రెండు బోర్లలో నీరు సమృద్ధి గానే ఉండే గత 15 రోజులుగా బోర్లలో నీరు తగ్గుతూ వచ్చి పూర్తిగా నీరు పొయ్యని పరిస్థితి వచ్చింది. పశువుల తాగునీటి మందమే ఉన్నాయి. పెట్టుబడి కూడా పోయింది. ధర్మ రెడ్డి పల్లి కాలువలో కొంచెం కొంచెం నీరు వచ్చిన బయటపడేవాళ్ళం.

పారిశుధ్య పనులు నిరంతరం నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రామాలలో పారిశుధ్య పనులు పక్కాగా, నిరంతరం జరుగుతుండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జీ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం, గిరిబోయినగూడెం, సికింధర్ నగర్, మోటకొండూరు గ్రామాలలో, అనంతరం ఆత్మకూర్(ఎం) మండలం రాయిపల్లి, ఆత్మకూరు గ్రామాలలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించారు. నర్సరీలను పరిశీలించి ఇంటి అవసరాలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలన్నారు. త్రాగునీరు వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడాలని, పైల్ లీకేజీలను అరికట్టాలని, నీరు వృథాగా పోరాదని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలని తెలిపారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయాలలో జరుగుతున్న దరఖాస్తుల డేటా ఎంట్రీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో మండల అభివృద్ధి అధికారులు వీరాస్వామి, ఎండి నిరంజన్, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

సామాజిక భద్రత చట్టాన్ని రూపొందించాలి

నవతెలంగాణ-బీబీనగర్



రోడ్డు రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టాన్ని రూపొందించాలని సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని పోచంపల్లి చౌరస్తా వద్ద ఆటో కార్మికులతో కలిసి ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో రోడ్డు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రీరాములు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంచాల రమేష్, తిక్క నరసింహ, పొట్ట మైసయ్య, తాళ్ల సుధాకర్, దోసపాటి జంగయ్య, గోలకొండ కిషన్, మంచాల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బోగారంలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామ ప్రాథమికొన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ పాల్గొని పాఠశాలలోని విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్, పెన్నులు, ఉత్తమ విద్యార్థులకి మోమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎం.విఘ్నేశ్వర రాణి, వై.శ్రీలత, కె.శేకరయ్య, పి. శ్రీవాణి, విద్యా కమిటీ చైర్మన్ కడారి పాపయ్య, గ్రామ యువకులు ఎస్కే. మోహిన్, జల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, కూనూరు బక్కులు, మోహన్ రెడ్డి, బిఎన్ యాదవ్, బైకానీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలలో చిత్రలేఖనంలో పల్లవి ఉపన్యాసంలో బొడ్డుపల్లి స్పందన పాటల పోటీలలో నవ్య శ్రీ పెయింటింగ్ లో లోకితలు ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు . విద్యార్థులను మండల విద్యాధికారి మాతృనాయక్ ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు ఉపాధ్యాయులు అభినందించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కొర్రలోకియా నాయక్, నల్ల నరసింహ, శ్రీనయ్య , తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యారంగానికి కేటాయించిన నిధులు ఆచరణలోకి తీసుకురావాలి

నవతెలంగాణ -నకిరేకల్



బడ్జెట్ లో విద్యకు కేటాయించిన నిధులను ప్రతిపాదనలకే పరిమితం కాకుండా ఆచరణలోకి తీసుకొస్తే ప్రయోజనం ఉంటుందని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు టి. నరసింహమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈసారి బడ్జెట్లో విద్యారంగానికి గతంలో కంటే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. విద్యా రంగానికి రూ. 21389 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం కోసం బడ్జెట్ లో రూ. 500 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. గతంలో లాగా అరకొర వసతులతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల మాదిరిగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఉండొద్దని సూచించారు. మెరుగైన వసతులతో, విద్యా ప్రమాణాలు పెంపొందించే దిగా ఉండాలన్నారు. యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీల ఏర్పాటు, అన్ని పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేస్తామనడం అభినందనీయమన్నారు.

బాలికల మృతిపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరపాలి



- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ఎస్సీ హాస్టల్లో ఇద్దరు బాలికల మృతిపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరపాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పట్టణంలోని ఎస్సీ హాస్టల్ను సందర్శించారు. బాలికల మృతి పట్ల విద్యార్థులతో సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేత పత్రాల విడుదలపై మాట్లాడుతున్నారని ఆ ప్రస్తావన కంటే ముందు సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చలు అనే యుద్ధం చేయాలన్నారు. హాస్టల్ లో ఉన్న నిరుపేద పిల్లల జీవితాల గురించి ఆలోచించాలన్నారు. ఒక్కొక్క వార్డెన్ పది హాస్టల్స్ ఎలా అజమాయిస్ చేస్తారు అన్నారు. ఆ హాస్టల్ వార్డెన్ హాస్టల్లో లేకపోవడానికి తీవ్రంగా ఖండించారు. సంక్షేమ హాస్టల్స్ గురుకులాలపై ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలన్నారు. అన్ని రకాల హాస్టల్ కు మనస్తత్వ శాస్త్రవేత్తలను నియమించాలన్నారు. కౌమార దశలో ఉన్న పిల్లలను సిబ్బంది, వాచ్మెన్, వంటలు చేసేవారు కొందరు వేధించడం సరికాదన్నారు. విద్యార్థుల మృతి చెందిన ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ చేసిన ఉద్యమాలలో పాల్గొన్న వారిపై కేసులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని పోలీసులను కోరారు. భవ్య శ్రీ, వైష్ణవిల మృతి గురించి ప్రస్తుత ఎమ్మెల్యే లేక మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడకపోవడం విచారకరమన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు .లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చండూరు ఆర్డీవో ఆఫీసులో పోస్టులు ఖాళీ

- డిప్యుటేషన్‌తో నెట్టుకొస్తున్న వైనం

నవతెలంగాణ - చండూరు



చండూరు లో ఆర్డీవో కార్యాలయాన్ని గతేడాది అక్టోబర్ 4న ప్రారంభించారు. అయితే నేటికీ ఒక్కటంటే ఒక్కటి కూడా రెగ్యులర్ పోస్టును కేటాయించకపోవడం గమనార్హం. ఎమ్మార్వో ఆఫీస్ లో పని జరగని పక్షంలో అప్పీల్ కోసం ఆర్డీవో ఆఫీస్ కు వెళ్తారు. అలాగే నాలా దరఖాస్తులు, భూ వివాదాలు కోర్టు కేసులు, లేట్ డెత్, లేట్ బర్త్ సర్టిఫికెట్ల కోసం ఆర్డీవో ఆఫీస్ కు ప్రజలు వస్తుంటారు. మొత్తంగా ఇది డివిజన్ కోర్టుగా ఉంటుంది.ఇంతటి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ చండూరు ఆర్డీవో కార్యాలయానికి మాత్రం ఒక్క పోస్ట్ కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం డిప్యూటేషన్ల మీద ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు అటెండర్లు,ఒక రికార్డు అసిస్టెంట్ పనిచేస్తున్నారు. కనీసం నైట్ వాచ్మెన్ కూడా లేడు. ఇన్‌వార్డ్,అవుట్ వార్డ్ సేవలు కూడా లేవు. ఆర్డీవో పోస్ట్ కూడా డిప్యూటేషన్ పైనే కేటాయించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దామోదర్ రావు ను ఇక్కడ డిప్యూటేషన్ పైన ఆర్డీవో గా బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పోస్ట్ కూడా ఖాళీగా ఉంది.ఆర్డీవో కార్యాలయం పరిధిలో చండూరు, మునుగోడు, మర్రిగూడ, నాంపల్లి గట్టుప్పల మండలాలు ఉన్నాయి. నిత్యం వివిధ అవసరాల నిమిత్తం ఈ మండలాలకు చెందిన ప్రజలు ఆర్డీవో కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారు.

ఈవీఎంల తనిఖీ పూర్తి కాగానే మాక్‌పోల్

- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈవీఎం యంత్రాల మొదటి దశ తనిఖీ పూర్తి కాగానే మాక్ పోల్ నిర్వహించనున్నట్టు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు తెలిపారు. శనివారం కాన్ఫరెన్స్ హాలులో



ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ సాధారణ ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలకు ఉపయోగించే వస్తువులు, వాహనాలకు సంబంధించిన ధరలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా సెక్టార్ అధికారుల శిక్షణ కార్యక్రమం కూడా పూర్తైనట్టు తెలిపారు. ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలకు ఉపయోగించే అన్ని రకాల వాటికి సంబంధించిన రేట్ కార్డు నిర్ణయించినందున, సూచించిన రేట్లకు ఎన్నికల ఖర్చు లోబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి నుండి ఉడుత భాస్కర్, మంగు నరసింహారావు, బిఎస్పి నుండి బట్టు రామచంద్రయ్య, కాంగ్రెస్ నుండి కూర వెంకటేశం, కొలుపుల గణేష్, సయ్యద్ ముల్తానిషా, సోమ రవీందర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

కేరళ ప్రభుత్వంపై కేంద్రం నిరంకుశ ధోరణి మానుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ -మునుగోడు

కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలోఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం పై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ అణిచివేత ధోరణి అవలంబిస్తుందని అన్నారు. కేరళలో విపత్తులు, కష్టకాలంలో కూడా సహాయం చేయకుండా కేంద్రం మొండి చేయి చూపిందన్నారు. ఎల్ డి ఎఫ్ ప్రభుత్వాన్ని అన్ని విధాల ఆటంకాలు కలిగిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆరోపించారు. కేరళ ప్రభుత్వం ఆదాయం ఉత్పత్తి లో ముందంజలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన సంక్షోభం ఏర్పడిందన్నారు. 2021- 22 లో కేరళ రుణ పరిమితి తగ్గించిందని అన్నారు. జీఎస్టీ వంటి ఆదాయ వనరును తగ్గించిందని అన్నారు. ప్రతిపక్ష నేతలపై ఈడి ,సిబిఐ ,ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్లను ఉపయోగించడం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశాలలో కేంద్రం జోక్యం చేసుకొని దుర్వినియోగం చేయడం, ప్రభుత్వ వ్యవహారాలలో గవర్నర్ జోక్యం చేసుకొని మితిమీరి వ్యవహరించడం ,ప్రభుత్వ పని విధానం పై ప్రభావం పడుతుందని అన్నారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం విద్వేష పూరిత వైఖరి అవలంబించడం సరికాదని ఇది మేధావులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ



కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాసరాని శ్రీను , వేముల లింగస్వామి , బొందు అంజయ్య , సాగర్ల మల్లేష్ ,యాసరాని వీరయ్య , మేడి రాములు తదితరులు ఉన్నారు.

16 సమ్మెను జయప్రదం చేయండి



- ఆర్టీసీ జేఏసీ

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బస్టాండ్ లో జేఏసీ నాయకులు సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీని ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు కార్మిక చట్టాలను సవరణ చేస్తుండడం దుర్మార్గమన్నారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశ పెడు తున్న కేంద్ర ప్రభుత్వం వాటికి ఇచ్చే సబ్సిడీని నేరుగా ఆర్టీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎన్ సి సైదులు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిపో కార్యదర్శి డి. రవికుమార్, ఎస్ డబ్ల్యు ఎఫ్ డిపో కార్యదర్శి వి. లక్ష్మయ్య, డిపో నాయకులు వేల్పుల వెంకన్న, కార్మికులు భాస్కర్, మల్లయ్య, అంజయ్య, సైదులు,చైతన్య, బేగం, యాకమ్మఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న కృషి అభినందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ అన్నారు. శనివారం దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. డాక్టర్ జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో 458 మంది విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీచేశారు. మూడు లక్షల 40వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలు, మెడిసిన్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జ్ వల్లూరి వెంకటరాజు, ఉపాధ్యాయులు రాములు, మోటె సత్తయ్య, ఎల్.నర్సింగ్‌రావు, రాజేంద్రప్రసాద్, దివీస్ అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు.

సీపీఆర్‌తో పునర్జన్మ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి




రోడ్డుమీద గుండెపోటుతో పడి ఉన్న వ్యక్తికి సకాలంలో సీపీఆర్ అందిస్తే పునర్జన్మ అందించినట్లే అని కామినేని వైద్య విద్యా కళాశాల.ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సాయి సత్యనారాయణ పేర్కొన్నారు. కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నార్కట్ పల్లి సౌజన్యంతో గుండెపోటుకు గుండె నిర్మాణ అవగాహనా కార్యక్రమాన్ని బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఆడ మగ అని తేడా లేకుండానే ప్రస్తుతం గుండెపోటు వస్తుందన్నారు. వచ్చినవారికి అత్యవసర ప్రథమచికిత్స అందించడమే సీపీఆర్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటమ్మ, ఏ ఎస్ ఐ నర్సిరెడ్డి, డాక్టర్ సుమిత్, డాక్టర్ షామిని, డాక్టర్ శివకుమార్, డాక్టర్ రాకేష్, అడ్మిన్ హలీముద్దీన్, అస్మత్, మార్కెటింగ్ పి ఆర్వో కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి అడ్డాగా గుడిబండ గ్రామం

- పక్కదారి పట్టిన 50 లక్షల రూపాయలు నిధులు

నవతెలంగాణ -కోదాడ రూరల్

మండల పరిధిలోని గుడిబండ గ్రామం సినీ నటుడు కాంతారావు పుట్టిన ఊరుగా రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గ్రామం. ప్రస్తుతం అధికారులు, ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతికి అడ్డాగా మారింది. దళిత బంధు అవినీతి మరిచిపోక ముందే మరో అవినీతి కోణం వెలుగులోకి వచ్చింది. ఉప సర్పంచ్ సంతగాని ఫోర్జరీ చేస్తూ సుమారు 50 లక్షల రూపాయల వరకు కార్యదర్శి , 3వ వార్డ్ మెంబర్ కలిసి కా చేసిన వైనం నియోజకవర్గంలోనే సంచలనంగా మారింది . దీనిపై స్వయంగా ఉప సర్పంచ్ సంధ్యారాణి కలెక్టర్ వెంకట్రావుకు దీనిపై ఇటీవల ఫిర్యాదు చేశారు. గ్రామంలో చేసిన పనులకు సర్పంచి సంతకాలు చేయకపోవడంతో అప్పట్లో ఆమె చెక్ పవర్ రద్దయింది. అప్పటినుంచి నోట్ 5 ఎంబి లు చెక్కులపై ఉపసర్పంచి సంతకాలు చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. దీనిని అదునుగా భావించిన గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ ఫాతిమా మూడో వార్డు మెంబర్ శేషు ఇరువూరు కలిసి గ్రామపంచాయతీకి చెందిన 15వ ఫైనాన్స్ నిధులు సుమారు 50 లక్షలు ఉప సర్పంచ్ తెలియకుండా ఎలాంటి పంచాయతీ తీర్మానం లేకుండా ఇద్దరు కలిసి డ్రా చేసి ఆ సొమ్మును సొంత ఖర్చులకు వాడుకున్నారు అని ఉప సర్పంచ్ సంధ్యారాణి ఆరోపిస్తున్నారు.ఉప సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేసి డబ్బులను విత్‌డ్రా చేసిన వ్యక్తులను చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు మో చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



వికలాంగుల సంక్షేమానికి నిధుల ప్రస్తావనేది ?

- 2,75,891 కోట్ల బడ్జెట్లో వికలాంగులకు పైసా కేటాయించలేదు
- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమనికి ఒక్కపైసా కూడా కేటాయించలేదని, బడ్జెట్‌లో వికలాంగులకు నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేసిందని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలనీ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 5శాతం రూ13,794.55 కోట్లు కేటాయించాలన్నారు. నిధులు కేటాయించకుండా కొత్త పెన్షన్స్ ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం చెప్పిన విదంగా పెన్షన్స్ పెంచేందుకు నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



- కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

నవతెలంగాణ-భువనగిరి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ అన్నారు. శనివారం పట్టణంలోని 23వ వార్డులో కమ్యూనిటీ హాల్ వద్ద గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహా లక్ష్మి పథకం రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాల అమలుపై విద్యుత్ అధికారులుతో, మున్సిపల్ అధికారులతో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేశారు. వార్డు ప్రజలతో రెండు పథకాలు కావాల్సిన కరెంట్ మీటర్ రీడింగ్ బిల్, గ్యాస్ సిలిండర్ సంబంధించిన సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను ప్రజలతో అధికారులకు అందించారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రానున్న పార్లమెంటు ఎన్నికలలో కూడా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు హరి సింగ్,రమణి ,మున్సిపల్ అధికారులు పొట్ట శ్రీనివాస్ వార్డు నాయకులు గోపే బాబు, బర్రె క్రాంతి, కోళ్ల విశ్వనాథం పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఉత్తంకుమార్ రెడ్డి చేయూత

నవతెలంగాణ-నేరేడుచర్ల

పాలకవీడు మండలం గుండ్లపహాడ్ గ్రామంలో రూ 5 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ భూక్యా గోపాల్ జడ్పిటిసి మలోతు బుజ్జి మోతీలాల్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా గోపాల్ మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మండలంలో గ్రామాల అభివృద్ధి ఎన్ఆర్ఈజీఎస్ నుండి కోటీ 90 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.మండల ప్రజల పక్షాన మంత్రి ఉత్తమ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో మహమ్మద్ వాజీద్ కో ఆప్షన్ సభ్యులు, మలమంటి వీరనారాయణ, ముండ్ల మట్టయ్య, గొనె వీరబాబు, దొంతగాని కోటేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్, భూక్యా దర్గా,షేక్ చోటి,జాలా నాగయ్య అమరారపు అనిల్, అమరారపు జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీకి ఎంపికైన భార్గవి

నవతెలంగాణ-రాజాపేట



మండల పరిధిలోని పారుపల్లి గ్రామానికి చెందిన బుగ్గ భార్గవి రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ అవార్డు పోటీకి ఎంపికయ్యారు. శనివారం డీఈవో నారాయణరెడ్డి ఉత్తర్వులను వివరించారు. పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి చదివిన బుగ్గ భార్గవి జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డు పోటీకి పాల్గొనగా "ఆవు పేడను ఎత్తేసే పరికరం" యూనిట్‌ను గైడ్ టీచర్ బుస్సరమేష్ వ్యవహరించారు. రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బుగ్గ భార్గవిని ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న రాజపేట కళాశాలలో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, లెక్చరర్ల బృందం, తోటి విద్యార్థులు శాలువలతో సత్కరించారు. ప్రస్తుత పారుపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం బుగ్గ భార్గవిని ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇతర జర్నలిస్టులు, చీర మహిపాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, అన్ని పార్టీల నాయకులు ఉద్యోగులు అభినందించారు.

జీవో నెం.51ని సవరించాలి

- 16న గ్రామీణ భారత్ బంద్ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందజేత
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న

నార్కట్‌పల్లి

:గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 51 సవరణ చేసి మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె గోని యాదగిరి గౌడ్ కు , ఎంపీ ఓ సత్యనారాయణకు పంచాయతీ కార్మికులతో కలిసి ఈనెల 16న జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జరిగే గ్రామీణ భారత్ బంద్, దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొంటున్నట్లు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు నడుకుడు బిందెల నరసింహ,ఎల్లయ్య, షకీల్, మారయ్య, శంకర్ పాల్గొన్నారు.



జియాలజి విద్యార్థుల క్షేత్ర పర్యటన



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

స్థలాల పరిశీలన, వాటి ఆవిర్భావం, క్షేత్రంలో పరిశీలనవంటి అంశాలను గూర్చి తెలుసుకోవడానికి మహాత్మాగాంధీ యూనివర్సిటి జియాలజి విభాగపు ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఒకరోజు క్షేత్ర పర్యటన చేశారు. శనివారం వరంగల్ నగరంలో నుండి ఏటూరునాగారం వెళ్లే రహదారిలో మల్లంపల్లి వద్ద ఎపార్కియన్ విషమ విన్యాసం, అందులో నిక్షేపించబడిన ఐరన్ నిక్షేపాలు (లేటరైట్స్)ను పరిశీలించారు. ఈ ప్రాంతంలో ప్రొటెరోజోయిక్ మహాయుగము నకు చెందిన పాంఫిల్ బేసిల్ పాఖాల్ శిలలు క్వార్ట్జైట్స్ పందికుంట గ్రామం వర్డ్స్ షేర్స్ శిలలు, ఎంచెంచెరువు వద్ద డోలమైట్ శిలలను పరిశీలించారు.ములుగు సమీపంలో శిలలు ఒత్తిడికి గురికావడం వల్ల ఏర్పడిన ముడతలు (ప్రతులు), చల్లవాయి ప్రాంతంలో ఇసు రాళ్ళలో ఏర్పడిన తరగగుర్తులు, ప్రహహ సంప్త వంటి నిర్మితులను, లక్నవరం చెరువు సమీపంలో షేల్స్ శిలలను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఈ పరిశీలన కు విద్యార్థుల వెంట డా? ఆంజనేయులు, జి. సుధాకర్ వెళ్లారు.ఈ కార్యక్రమానికి చొరవతీసుకొని క్షేత్రశీల అభ్యసనానికి అనుమతించిన విశ్వవిద్యాలయం ఉపకులపతి, రిజిస్ట్రార్ , సహకరించిన పిన్సీ, సైన్స్ ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమానిక్ రూట్మ్యాప్ రూపొందించి జియాల విభాగ అధిపతి డా౹ఎం౹కె. మధుసూధన్ రెడ్డి , అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

అవినీతిపై విచారణ జరిపించాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై సిటింగ్ జడ్జితో ఎంక్వయిరీ కమిటీ వేసి విచారణ జరిపించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. మండల కేంద్రంలో జరిగిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని శనివారం చేపట్టిన ధర్నాకు హాజరై మాట్లాడుతూ నేరేడుచర్ల లోని సర్వేనెంబర్ 243 244 ప్రభుత్వ భూమిలో 126 గజాల స్థలం కేటాయించి ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సెక్రటరీ సభ్యులు గోపినపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ పార్టీ డివిజన్ కన్వీనర్ పల్లన్న ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సయ్యద్, పీవైఎల్ జిల్లా నాయకులు కరుణాకర్, ఓడబ్ల్యూసత్యక్క పావని మరియమ్మ గోపి, మాలాంబి, లక్ష్మి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్‌ల పై అవిశ్వాసం పెట్టాలని వినతి

నవతెలంగాణ-హాలియా

హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌వెంపటి పార్వతమ్మ -శంకరయ్య ,వైస్ చైర్మెన్‌నల్గొండ సుధాకర్ లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు శనివారం _ కలెక్టర్‌హరిచందన దాసరికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు , ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, 2వ వార్డ్ ఎడవల్లి అనుపమ-నరేందర్ రెడ్డి,మూడో వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధా-రాజా రమేష్ యాదవ్,7వ వార్డు పిల్లి చంద్రకళ- ఆంజనేయులు,8వ వార్డు ప్రసాద్ నాయక్, 9వ వార్డు తక్కేళపల్లి ఎల్లమ్మ,,వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తక్కేలపల్లి సైదులు, తదితరులు ఉన్నారు.

ధనవంతులకంటే గుణవంతులు మేలు: మంత్రి సీతక్క

నవతెలంగాణ-మర్రిగూడ

ధనవంతులకంటే సమాజానికి సేవ చేయాలనే మంచి సేవ దృక్పథం ఉన్న గుణవంతులు మేలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం హైదరాబాదులోని తన ఛాంబర్‌లో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ మాథ్స్అండ్ సైన్స్ మెటీరియల్ ఆవిష్కరించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మర్రిగూడ మండలానికి చెందిన పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెల్లం పాండురంగారావు ఒకవైపు ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ మరోవైపు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే తపనతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందిస్తూ సమాజం పట్ల తను చేస్తున్న సేవా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెల్లం పాండురంగారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు హైదరాబాద్,మేడ్చల్, మహబూబ్నగర్,రంగారెడ్డి జిల్లాలో 3000 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఆయన వెంట ఫౌండేషన్ మెంబర్ అజయ్ కుమార్, తిరుమలేష్ ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ-సూర్యాపేట

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు.శనివారం స్థానిక ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఇటీవల జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమోనాలను టీ హబ్ సూర్యాపేట ల్యాబ్ నందు పరీక్షించగా 17 మంది దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నట్టు గుర్తించడం జరిగిందని తెలిపారు. కాగా సుమారు వారం రోజులు వారికి చికిత్స అందించగా వారంతా కోలుకున్నట్లు పర్7. సర్వారం గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని సత్వరం చర్యలు తీసుకోవాల్సిందిగా సంబందింత శాఖా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

పంటల సాగులో సాంకేతికతను ఉపయోగించుకోవాలి

- కలెక్టర్ హరిచందన

నవతెలంగాణ-కట్టంగూర్



: రైతులు సంఘటితంగా ఏర్పడి పంటల సాగులో సాంకేతికతను ఉపయోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలో గల గంగాదేవిగూడెం సమీపంలో ఉన్న కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఆమె అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ కేశవ్ పాటిల్ తో కలిసి సందర్శించారు. సంఘం నిర్వాహకులు నిమ్మ స్టోరేజీ యూనిట్, ప్రాసెసింగ్ యూనిట్, సోలార్ డయ్యర్స్ గురించి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూరగాయాలు, పండ్ల వ్యర్థాలతో ఎరువు తయారీపై దృష్టి పెట్టాలన్నారు. సన్న, చిన్న కారు రైతులు సమస్యలను పరిష్కరించుకునేదుకు సంఘటితంగా ఎఫ్ పీఓను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ కుమార్, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల అధికారి సంగీత లక్ష్మీ డీఆర్డీఏ పీడీ కాళిందిని, నాబార్డు జిల్లా మేనేజర్ వినయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహరెడ్డి, నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, తాసీల్దార్ డొంకెన స్వప్న, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, వ్యవసాయ అధికారులు, శ్రీనివాస్, గిరిప్రసాద్, జానిమియా. ఆరు సిరిగిరెడ్డి కుమార్ రెడ్డి, ఏపీఓ కడెం రాంమోహన్, ఏపీఎం చౌగోని వినోద, ఎఫ్పీఓ చైర్మన్ సైదమ్మ, ఐఆర్డీఎస్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

- నవజ్యోతి స్కూల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని హౌసింగ్‌బోర్డ్‌లో ఉన్న నవ జ్యోతి స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం స్థానిక నూకల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ సామాజిక సేవ విద్యార్థులు అలవర్చు కోవాలన్నారు నవ జ్యోతి పాఠశాల ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతగా ఎదగాలన్నారు. ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బాటలు వేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. వేడుకలు అంగరంగ వైభవంగా జరిగే జరిగాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరి రెడ్డి, పాఠశాల యాజమాన్యం చార్లెస్ మాత్యు, సిమ్మి చార్లెస్, ఉపాధ్యాయులు ఎస్ కే అజీజ్, ఎండి సిరాజ్, మసూద్ అలీ, అజమున్, హరి ప్రసాద్, వెంకటాచారి, రాజశేఖర్, సుజాత, సుమిత్ర, కోటేశ్వరి, జ్యోతి, కౌసర్, మానస తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్‌సీ పరిశీలన

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఎఫ్ ఎల్‌సీ ని పకడ్బందీగా చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో ఈ వి ఎం గోదాంలో చేపట్టిన ఎఫ్ఎల్‌సీ ని నోడల్ అధికారి బి. తిలైవి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నిక నేపథ్యంలో చేపట్టిన ఎఫ్ఎల్‌సీని ఈసిఐ నిబంధన మేరకు ఈ నెల 5 నుండి 14 వరకు పకడ్బందీగా ఈసిఐ ఇంజనీర్లతో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నరు అని తెలిపారు. 1867 వివిఫ్యాట్స్, 2811 బి.యు లు, 1747 సి.యు లకు ఎఫ్.ఎల్.సి చేపడుతున్నట్లు ఈ కార్యక్రమ నిర్వహణకు 13 మంది ఈసీఐ ఇంజనీర్లతో పాటు 150 మంది రెవెన్యూ సిబ్బంది నియమించామని తెలిపారు. తదుపరి ఈ వి ఎం నోడల్ అధికారి తిలైవి మాట్లాడుతూ ఈసిఐ నిబంధనల మేరకు ఎఫ్ఎల్‌సీ ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదు రోజుల నుండి ఎఫ్ఎల్‌సీ నిర్వహించిన ఓటింగ్ యంత్రాల పరిశీలనతో పాటు ఎఫ్ఎల్‌సీనిర్వహిస్తున్న తీరును కలెక్టర్ తో కలసి పరిశీలించి ఈసిఎల్ ఇంజనీర్ల కు పలు సూచనలు, సలహాలు చేశారు. ఆరవ రోజు వరకు 1150 వివిఫ్యాట్స్, 1432 బి యు లు, 1155 సియు లు ఎఫ్ఎల్‌సీ చేపట్టామని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట కృష్ణయ్య, హుజూర్ నగర్, జగదీశ్వర్ రెడ్డి, కోదాడ సూర్యనారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలి

నవతెలంగాణ-నల్గొండటౌన్



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలు నిరసిస్తూ 1996 కేంద్ర వెల్ఫేర్ బోర్డు చట్టం రక్షణ కోసం కోసం ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అన్ని రకాల కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి సుంకిషాల వెంకన్న, భావన నిర్మాణ కార్మిక సంఘాల పట్టణ అధ్యక్షులు సలివొజు సైదాచారి, శాంబిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవన్లో భాను నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణంలో వాడే ఇసుక ఇటుక సిమెంటు స్టీలు పెయింట్ తదితర ముడి సరుకుల ధరలను నియంత్రించాలన్నారు. 1998 సెస్సు చట్టం ప్రకారం సెస్సునిధులను సమర్థవంతంగా వసూలు చేసి, వాటిని కొత్త సంక్షేమ పథకాల కోసం నిర్మాణరంగ కార్మికులకు ఖర్చు చేయాలన్నారు. పట్టణంలోని అన్ని అడ్డాలలో విస్తృతంగా 12 ,13 ,14 తేదీల్లో కరపత్రాల పంపిణీ చేయాలని, 14 వ తేదీ సాయంత్రం బైక్ ర్యాలీ 16 సమ్మె సందర్భంగా పెద్ద గడియారం సెంటర్లో జరిగే సభలో భవనిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ (సిఐటియు ,ఏఐటీయూసీ, బి ఆర్ టి యు ,ఐ ఎన్ టి యు సి) నాయకులు అద్దంకి నర్సింహ్మా గుండె రవికుమార్, వెంకటేశం, సహదేవ్ పాల్గొన్నారు.

పథకాల్లో ఎరుకల కులస్తులకు సముచిత స్థానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎరుకల కులస్తులకు ప్రభుత్వ పథకాలలో సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నల్గొండ జిల్లా కమిటీ 2024 క్యాలెండర్ ను హైదరాబాదులోని తన కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎరుకల కులస్తులకు అన్ని రకాలుగా అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎరుకల కులస్తులకు ప్రభుత్వ పథకాలలో సముచిత స్థానం కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తూ రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రస్తాపురం వెంకన్న, వెలుగు యాదగిరి, వెలుగు రమేష్, కార్యదర్శులు సుల్తాన్ వెంకన్న, మానుపాటి పరుశురాం, మానుపాటి సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు మేడ గోవర్ధన్, మానుపాటి రమేష్, ఉంద్రాతి శివ, సాలం నరేశ్, రస్తాపురం ప్రవీణ్, ఉంద్రాతి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ టౌన్



నల్లగొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్‌గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే అందుకు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించడానికి కష్టపడాలని తెలిపారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, ఆఫీసర్లుగా మారారు. ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అలుగుబెల్లి స్పందన, పర్వత రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మణ్, ఫాతిమా పాల్గొన్నారు.

భారత్ బంద్ ను విజయవంతం చేయండి

నవతెలంగాణ- కోదాడరూరల్



భారత్ బంద్ విజయవంతం చేయండి అని ఐఎఫ్ టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు అన్నారు. శనివారం పట్టణంలోని లాల్ బంగ్లాలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న భారత్ బంద్ కి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నదని, కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను తీసి వేసి కార్మికులకు అన్యాయం చేస్తూ, సంపన్న వర్గాలకు బహుళ జాతి కంపెనీలకు లబ్ధి చేకూరే విధంగా ఈ చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడం జరిగిందన్నారు. అట్లాగే ఢిల్లీలో రైతాంగం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం చేయడంతో ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారు, కానీ రైతాంగానికి ఆ సమయంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టేశారని వాటి ఊసేత్తడం మరిచారని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు తోడ్పాటు అందించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజా కంఠక పాలనను నిరసిస్తూ జరిగే భారత్ బంద్ లో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, మైసయ్య, కొండలు, రామారావు, నాగేష్, సైదులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

60 ఏండ్ల విధ్వంస పాలనను సరిచేసినం

- ముఖ్యమంత్రి,మంత్రులకు అనుభవం లేదు
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్



60 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ విధ్వంస పాలను సరిచేస్తూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగిందని మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కోసం కొట్లాడింది నీళ్ల నిధులు నియామకాల కోసమని కృష్ణా నీటిలో మన వాటా తేల్చకుండా ప్రాజెక్ట్ లను కేఆర్ఎంబీ కు అప్పజెప్పడం అంటే ప్రాజెక్టులపై హక్కులను కోల్పోవడమేనని పేర్కొన్నారు. ఆఖరికి మంచినీటికి కూడా మనం సొంతంగా వాడుకునే హక్కు ఉండదన్నారు. అధికారం కేంద్ర ప్రభుత్వం చెప్పు చేతుల్లోకి పోతుందన్నారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి ఈ నెల 13న నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక నాయకులు ఒక సవాలుగా స్వీకరించి.. పెద్ద ఎత్తున రైతులను సమీకరించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవి , నల్లగొండ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు వరంగల్ మాజీ మేయర్ రవీంద్ర సింగ్... మాజీ ఆర్ఓ శరణ్య రెడ్డి, కనగల్ ఎంపీపీ ఎస్కే కరీం పాషా జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, నల్లగొండ మాజీ ఎంపీపీ నారాబోయిన బిక్షం, సింగిల్ విండో చైర్మన్లు, వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బకరం వెంకన్న తిప్పర్తి కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, పలువురు ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీలు అనుబంధ సంఘాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

సీజనల్ వ్యాధుల నిర్మూలన కోసం జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు శనివారం స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఇటీవల జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలను సేకరించి టీ హబ్ సూర్యాపేట లాబ్ నందు పరీక్షించగా 17 మందికి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి తో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. వారికి చికిత్స అందించడం జరిగిందన్నారు వారంతా కోలుకుంటున్నారని సర్వారం గ్రామంలో పారిశుధ్యం లోపించిందన్నారు సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు నీటి నిల్వ ప్రాంతంలో దోమలు ఆవాసం ఏర్పరచుకొని ఒక్కొక్క దోమ 3000 గుడ్లను పెడుతుందన్నారు పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు రూపొందించుకొని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకొని వ్యాధులు నిర్మూలనకు ఉమ్మడి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ఇంది రాల రామకృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ

కృష్ణా జలాల పరిరక్షణకు పోరాటం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవ తెలంగాణ- హుజూర్ నగర్

ఉమ్మడి జిల్లా రైతులకు నష్టం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానది పరివాహక ప్రాంత ప్రాజెక్టులన్నింటినీ కె.ఆర్.ఎం.బి. కిఅప్పగించి సాగర్ ఆయా కట్టు రైతులను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు శనివారం జరిగినటిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చంటి క్రాంతి కిరణ్ తో కలిసి ఆయన మాట్లాడాడు కాంగ్రెస్ పార్టీ అనాలోచిత విధానాల వల్ల ఈ ప్రాజెక్టులన్ని కేంద్రం పరిధిలోకి వెళ్లాయన్నారు వాటిని సాధించు కొనే క్రమంలో అధినేత కేసిఆర్ తో కలిసి పార్టీ నాయకులు సాగర్ ఆయకట్టు రైతులు పోరాడాలన్నారు రానున్న కాలంలో పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రక్షాళన ఉంటుందన్నారు ఉద్యమకారులకు పార్టీ సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు రానున్న పార్లమెంట్ స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తాదన్నారు ఈనెల 13న కేసీఆర్ అధ్యక్షతన జరిగే చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలన్నారు నియోజకవర్గ ఇన్చార్జి చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ నాడు నీటి కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ నేల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసే పరిస్థితులు లేదన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

నవతెలంగాణ-చివ్వేంల

గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. శనివారం ఆకస్మికంగా చివ్వేంల గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య పనులను, మహాలక్ష్మి పథకం వర్తింపునకు గ్యాస్ కంపెనీ పేరు, గ్యాస్ కన్స్యూమర్ నెంబర్లు తప్పులు పడిన వారి వివరాలు సరి చేయు సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. రోజు సాయంత్రం లోగా ఇట్టి సర్వే 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఏ రకమైన తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఈ వారం రోజులలో అన్ని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలగా మార్చే స్థాయిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారి వెంట ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీవో గోపి, ఆర్ ఐ వెంకట రెడ్డి, టి ఎ విజయ్ కుమార్, కార్యదర్శి రజిని, గ్రామస్తులు ఖమ్మంపాటి రాము, కృష్ణ, బిక్షం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం

నవతెలంగాణ-తుంగతుర్తి

మాజీ ప్రధాని తెలంగాణ ముద్దుబిడ్డ బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని పివి నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం తెలుగుజాతి గర్వించదగ్గ విషయమని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ జాతి ఆణిముత్యం ఆర్థిక సంస్కరణల పితామహుడు దేశానికి సేవలందించిన పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత భారతరత్న పురస్కారానికి ఎంపిక చేయడం తెలంగాణ జాతికి గర్వించదగ్గ విషయం అన్నారు. హరిత విప్లవ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్ కు వ్యవసాయ రంగంలో అనేకమైన పరిశోధనలు చేసి కీర్తికెక్కిన స్వామినాథన్ కు భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల హర్షం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య నాయకులు రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాజ్యాంగం, చట్టాలపై ప్రజలందరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. కేవీపీఎస్ డైరీని శనివారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగంలో పొందుపరచబడిన చట్టాలు, హక్కుల గురించి కెవిపిఎస్ రూపొందించిన డైరీలో ముద్రించి అందరికీ అందజేయడం అభినందనీయమన్నారు. రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు, చట్టాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో వస్తున్న రుగ్మతలను సామాజిక చైతన్య స్ఫూర్తితో పారదోలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్, టీఎన్జీవోస్ నాయకులు నరహరి పట్నం, జిల్లా కన్వీనర్ జె.నరసింహారావు, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, కెవిపిఎస్ జిల్లా నాయకులు చినపంగి నరసయ్య, టేకుల సుధాకర్ పాల్వాయి కవిత, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అరబిందో మాత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురుకుల ప్రవేశ పరీక్ష కొరకు శిక్షణ పొందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు నిర్వహించే గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్షలలో విద్యార్థులు ప్రతిభను కనబరిచి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, సొంత ఊరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

మండలంలోని కొలనుపాక మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో సిఐ వేణు గోపాల్‌కుని షలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు బెదరబోయిన శంకర్, సిద్ధిరాములు, తలారి యాదగిరి, కర్ణాకర్, కిష్టయ్య, రవి, ప్రశాంత్, ప్రవీణ్, అమ్ నర్సయ్య, సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ దాతకు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహాన్ని ఇప్పించడానికి గ్రామాన్ని చెందిన వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్ విరాళం ఇవ్వడంతో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ విగ్ర ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో విగ్రహ దాత సాయికుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మేడి అంజి, అధ్యక్షులు మేడి కృష్ణ, విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షులు మేడి రవీందర్, గౌరవ అధ్యక్షులు మీడియా కోశాధికారి మేడి నరసింహ, సహాయ కార్యదర్శి మేడి రామలింగం, చింతల మల్లేష్, చింతల వెంకటేష్, మేడి మల్లేష్, చిరంజీవి, మేడి సాయిబాబా తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయికి ఎదిగిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో తృతీయ బహుమతి పొంది జాతీయ స్థాయికి ఎదిగిన తొమ్మిదో తరగతి విద్యార్థి తోలు అజయ్‌ను శనివారం డీఈఓ బిక్షపతి సన్మానించారు. మండలంలోని వీటి నగర్ మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థి తోలు అజయ్, గైడ్ టీచర్ ఎం. శ్రీవిద్య, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ తయారుచేసిన ప్రోటో టైప్ డివైస్ పాస్కల్ విధానంలో బస్సులోనికి ఈజీగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, కాళ్ల నొప్పులతో బాధపడేవారు, కీళ్ల నొప్పులు కలవారు ఒక మీటనొక్కగానే ప్రవేశించే విధంగా డిజైన్ తయారు చేశారు.. ఇది మొట్టమొదట జిల్లా స్థాయి నుంచి, రాష్ట్ర స్థాయికి సెలెక్ట్, జాతీయ స్థాయికి ఎదగడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు డాక్టర్ అడపాల వాణి తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చండూరు

ఘట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రాథమికత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవ కార్యక్రమమ%శీ% నిర్వహించారు. ఒక్క రోజు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయునిగా మారి చక్కగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.లింగస్వామి, ఉపాధ్యాయులు మమత, సిహెచ్.సంధ్యాభారతి, బి . చైతన్య పాల్గొన్నారు.

వల్లభాపురంలో పల్లెకు పోదాం కార్యక్రమం

నవతెలంగాణ-నకిరేకల్

గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల సాయన్న సందర్శించారు గ్రామంలో వ్యాపారులను అంగన్వాడి టీచర్లను ఆశా వర్కర్లను అమాలీలను ఆటో డ్రైవర్లను తోపుడుబండ్ల వ్యాపారస్తులను కలిసి ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యానాల శ్రీనివాసరెడ్డి, కొండేటి శ్రీను, చెలగాని రాములు, నాగరాజు, సతీష్, తీర్పారి మల్లేష్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినం ప్రకటించడంపట్ల హర్షం

నవతెలంగాణ-డిండి

లంబాడిలను గుర్తించి సంత్ సేవాలాల్ జయంతి రోజు సెలవు దినం గా ప్రకటించినందున లంబాడీలా ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతి నాయక్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకొండ అభివృద్ధి ప్రధాత నేనావత్ బాలునాయక్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గత ప్రభుత్వాలు లంబాడిలా ఓట్లను దండుకున్నాయి తప్ప వారి జీవితాలు వెలుగులో నింపలేదని ఆమె అన్నారు. గోర్ బోలి బాషను 8 వ షెడ్యూల్లో చేర్పించడానికి కేంద్రానికి సహకరిస్తామనడంఇంకా అద్భుతమన్నారు.

చింతపల్లి: సంత్‌సేవలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15నసెలవు దినంగా ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు కాంగ్రెస్ యువజన నాయకులు కిషన్ నాయక్, నేనావత్ సుమన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండలంలోని కురుమేడు గేటు పైన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైద్రాబాద్ మహా నగరంలో విగ్రహం ఏర్పాటు చేస్తామనడం ఆనందకరం అని గోర్ బోలి బాషను 8వ షెడ్యూల్లో చేర్పించడానికి కేంద్రానికి సహకరిస్తామనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఉప్పర వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా పౌరసంబంధాల అధికారిగా ఉప్పర వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం నల్లగొండ జిల్లా పౌరసంబంధాల అధికారిగా పనిచేసిన పి. శ్రీనివాసును మహబూబ్నగర్ జిల్లాకు అక్కడ ఏడిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లను ఆశాఖ కమిషనర్ బదిలీ చేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన వెంకటేశ్వర్లు 1989 గ్రూప్ 2 బ్యాచ్‌కు చెందిన అధికారి. 1992వ సంవత్సరంలో పౌర సంబంధాల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా హైదరాబాదులో తొలినియామకం. ఆతర్వాత సీనియర్ అసిస్టెంట్‌గా కూడా హైదరాబాదులోనే పనిచేశారు. ఆ తర్వాత మహబూబ్నగర్ లో ఏపీఆర్‌ఓగా, డివిజనల్ పీఆర్‌ఓగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత అదే జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన జగదీష్ వద్ద పర్సనల్ పీఆర్‌ఓగా పనిచేసిన అనుభవం ఉంది.

గ్రామీణబంద్‌కు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

నవతెలుగాణ-మఠంపల్లి

కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు, ప్రజా, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్‌కు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని సంఘం జిల్లా అధ్యక్షుడు మలోత్ బాలూనాయక్, నాయకులు భూక్య పాండునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిసయమై వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి గిరిజన వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ, గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం కాలరాస్తున్నదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో గిరిజనుల దామాషా ప్రకారం కేటాయించిన నిధులను గిరిజనుల అభివృద్ధికి ఖర్చు చేయకుండా వేలాది కోట్లు ఇతర పథకాలకు దారి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవులపై ఆధారపడి తరతరాలుగా అటవీ భూములను సాగు చేస్తున్న గిరిజనులకు హక్కులు కల్పించాలని సుప్రీంకోర్టు సైతం ఆదేశించినా ఇంతవరకు అమలుకునోచుకోలేదని పేర్కొన్నారు. గిరిజనులతో పాటు రైతులు, కార్మికుల హక్కులను కలరాస్తున్నారని నిరసనగా జరిగే సమ్మెను అన్నివర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.



మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, కేంద్ర కార్మిక సంఘాలు ఈ నెల 16 తలపెట్టిన సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ శనివారం నల్గొండ మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను పరోక్షంగా పెద్దపెద్ద కంపెనీల పరం చేస్తున్నారని ఆరోపించారు. 11వ పిఆర్సి చైర్మన్ సిఫారసుల చేసిన వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం 19,000 ,22,500 ,31,000 కేటగిరీల వారిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, ఐఎన్‌టియూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినోద్దీన్ , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు అవుట రవీందర్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి సుంకిశాల వెంకన్న, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, జెసి నాయకులు పందుల లింగయ్య, సంతోష్, ఎండి లతీఫ్, మాదారం భాస్కర్, ఏ శ్రీదేవి, కె.ధనమ్మ, జి జానమ్మ, పెరిక కళ్యాణ్, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఎస్‌పీఆర్ పాఠశాలలో స్వపరిపాలనాదినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల కేంద్రంలో ఎస్ పి ఆర్. పాఠశాలలో స్వపరిపాలన'దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ కే. శ్రీనివాసరెడ్డి తెలిపారు. సందర్భంగావిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా అధికారులుగా అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారని చెప్పారు. పాఠశాలలు ఒకరోజు బాధ్యత నిర్వహించి నా విద్యార్థులు జీవితంలోఉన్నత లక్ష్యాలను సాధించాలని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ అలుగు తెల్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టదు, ఏకాగ్రతకోల్పోకుండా లక్ష్యాల వైపు విద్యార్థులు పయనించాలని సూచించారు.పాండర్ శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణలో విద్యనుఅభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు విష్ణుమూర్తి ఉపేందర్ రెడ్డి. ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ కీర్తి, వైస్ ప్రిన్సిపల్ గా శివరాం.ఎంఈఓ గా హసి త డీఈవోగా ప్రణిత. కలెక్టర్. సాయి విద్యాశాఖ మంత్రిగా సిద్ధార్థ సీఎంగా. . గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కేతెపల్లి



అమరుల ఆశయాలు చరస్మరణీయమని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ కోనేటి భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రయ్య కేతేపల్లి సహకార బ్యాంకులో సుదీర్ఘకాలం పాటు సింగిల్ విండో డైరెక్టర్‌గా కొనసాగి సేవలందించారని చెప్పారు. ఇలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధకరం అని, భద్రయ్య మృతికి సంతాపాన్నివారి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య నాయకులు లకపాక రాజు .గోలి ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగీ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

నవతెలంగాణ- చింతపల్లి



ప్రతి ఉద్యోగస్తుడు ప్రజలకు ఒక జవాబుదారీగా ఉండాలని మాల్ కూరగాయల మార్కెట్ అధ్యక్షులు రామిడి నగేష్ అన్నారు.శనివారం చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వర నగర్ మాల్ మార్కెట్ సెక్రటరీ రఘుపతి రెడ్డి గత రెండు సంవత్సరాల ఐదు నెలలు మాల్ మార్కెట్ సెక్రటరీగా ఉన్నప్పటికీ ఉద్యోగరీత్యా గ్రేడ్ 2ప్రమోషన్ పొంది మిర్యాలగూడ మార్కెట్ కి బదిలీ కావడంచాలా బాధాకరమని అన్నారు. మార్కెట్లో పనిచేస్తున్నటువంటి సిబ్బంది మల్లికార్జున్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ప్రమోషన్లు , బదిలీలు ట్రాన్స్ఫర్లు సర్వసాధారణమన్నారు.. అనంతరం మార్కెట్ సెక్రటరీ ట్రేడ్ యూనియన్ లైసెన్సీదారులు శాల్వాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. మార్కెట్ కార్యాలయం తరఫున సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు రామిడి నాగేష్, రామ్ రెడ్డి, రాజు, కొండల్ రెడ్డి, శ్రీను, విజేందర్ రెడ్డి, సరికొండ వెంకటరెడ్డి, పంగనూరు శీను, పి శ్రీను,సేనా రెడ్డి, కే శ్రీను, దర్శన్, నరసింహ, వెంకట్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ సెక్రటరీ సన్మానించిన మార్కెట్ సిబ్బంది

శనివారంచింతపల్లి మండలంలోని మాల్ మార్కెట్ సెక్రటరీ రఘుపతి రెడ్డి ప్రమోషన్ రీత్యా బదిలీ కావడం తో మార్కెట్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, పరంజ్యోతి, షఫీ బాబా, శివ, రామకృష్ణ, కర్ణాకర్, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అహంకారం తగ్గించుకోవాలి



నకిరేకల్ :నిన్న శాసనసభలో గవర్నర్ ప్రసంగం చర్చ వేదికలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతున్నపుడు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వ్యంగంగా మాట్లాడుతూ హేళన చేయడం సబబు కాదని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభలో ఒక దళిత ఎమ్మెల్యే ప్రసంగిస్తున్నప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించే విధంగా ప్రవర్తించడం సభా నియమాలను ఉల్లంఘించడమేనన్నారు. జగదీశ్ రెడ్డి ఇంకా మంత్రినన్న అహంకారంతో మాట్లాడుతున్నారన్నారు. అహంకారం వలనే మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జహంగీర్, జిల్లా పృధ్వి, శౌర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, సతీష్, మధుసూదన్ పుట్ట గణేష్ రెడ్డి,వేముల సతీష్, శ్రీకాంత్, బాబా, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే ట్రాక్ పై పసికందు మృతదేహం

- మంట కలిసిన మానవత్వం

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

నల్లగొండ జిల్లా కేంద్రంలోమానవత్వం మంట కలిసింది. అప్పుడే పుట్టిన పసికందు మృతదేహాన్నితండ్రి రైల్వే ట్రాక్ మీద వదిలి వెళ్లాడు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవానికి నార్కట్ పల్లి మండలంలోని తొండల్వాయి గ్రామానికి చెందిన నవిత పది రోజుల క్రితం వచ్చారు. ఈమెకు ఇద్దరు కవలలు జన్మించారు. ఇద్దరూ అమ్మాయిలే. అనంతరం నిన్న సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక పాప చనిపోయింది. దాంతో తండ్రి శేఖర్ పాప మృతదేహాన్ని నల్లగొండలోని పానగల్లుబ్రిడ్జి కింద ఉన్న రైల్వే ట్రాక్ పై వదిలి వెళ్లాడు. శనివారం ఉదయం రైల్వే ట్రాక్ మాన్ చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ కె. సాలకమ్మ, హెడ్ కానిస్టేబుల్ డి.రజిత సంఘటన స్థలానికి చేరుకొని పాప మృతదేహాన్ని నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఆసుపత్రి సిబ్బంది ఆ పాప నిన్న సాయంత్రం మే చనిపోయింది అని తెలపడంతో తల్లిదండ్రుల వివరాలు తెలుసుకున్నారు. పాప తండ్రి శేఖర్‌ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

కృష్ణా జలాలను కేంద్రం అధీనంలోకి తీసుకోవద్దు

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం కృష్ణానది నీటిని తమధీనంలోకి తీసుకోవాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు .శనివారం దామరచర్ల మండల జనరల్ బాడీ సమావేశం బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా , కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతల పథకం బ్రాహ్మణ వెళ్ళెంల ప్రాజెక్టుని పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైనదన్నారు. జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చెయ్యకుండా ఇవాళ నల్లగొండలో బహిరంగ సభ పెట్టే హక్కు కేసీఆర్‌కు ఉన్నదా అని ప్రశ్నించారు.ఎడమ కాలువ కింద నీరు లేక బోరు బావులు కింద నష్టపోయిన రైతులని క్షేత్రస్థాయిలో అధికారులు గుర్తించి ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులుధీరావత్ లింగా నాయక్, జిల్లా యాదగిరి , దామచర్ల మండలం సహాయ కార్యదర్శులుశాంతా ,కోటయ్య, మహిళా సమైక్య నాయకురాలు దుర్గమ్మ ,షమీం, వలపర్ల ఎంకన్న , పుట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

మేకల దొంగతనం కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-మర్రిగూడ



మేకల దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 8 మేకలు, ఒక కారు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు నాంపల్లి సీఐ నవీన్ కుమార్ శనివారం మర్రిగూడ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన ఇరగదిండ్ల సత్తయ్య ఈనెల 2 వ తేదీన మూడు మేకలు, పల్లె అంజనేయులు ఈనెల 7 న రెండు మేకలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు సిఐ నాంపల్లి పరిధిలో కేసు విచారణ చేపట్టడం జరిగిందని సీసీ కెమెరాల ఆధారంగా ఎరుపు రంగు కారులో ఈ నెల 2,7 తేదీలలో నిందితులు మేకలను దొంగలిచ్చినట్టుగా గుర్తించామన్నారు. పరిశోధనలో భాగంగా శనివారం సాయంత్రం మండలంలోని సరంపేట ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అదే సమయంలో ఎరుపు రంగు కారులో అటుగా వస్తున్న నిందితులు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వారిని విచారించగా మేకలను తామే దొంగిలించామని అంగీకరిం చినట్టు పేర్కొన్నారు. నిందితులుగా సంపంగి వెంకటేష్ (అలీ నగర్ చెక్ పోస్ట్), దాసర్ల వినోద్ (నిడమనూరు), కనుకల బాలరాజు (నర్సింగ్‌బట్ల నల్లగొండ) కూతటి క్రాంతి (కనగల్,నల్లగొండ) గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుల్లో ఒకరైన కూతటి క్రాంతి పరారీలో ఉన్నారని మిగతా ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. గతంలో కూడా వీరు నాంపల్లి, మునుగోడు, దేవరకొండ, మంచాల, నారాయణపురం మండలాలలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినట్టుగా ఒప్పుకున్నారని తెలిపారు. సిఐ నాంపల్లి ఆధ్వర్యంలో త్వరగా కేసును చేజించినందుకు ఎస్ఐ కే. రంగారెడ్డిని, పోలీస్ సిబ్బందిని, నల్లగొండ ఎస్పీ చందన దీప్తి, దేవరకొండ డిఎస్‌పి అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కే రంగారెడ్డి, పోలీస్ సిబ్బంది శంకర్ రెడ్డి,సైదులు,రమేష్, వహీద్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-దేవరకొండ

గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం భారతీయ జనతా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నేనావత్ మల్లేష్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని,భాగ్యనగరం నడిబొడ్డున 108 అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయడానికి వెళుతున్నటువంటి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్‌ను, గిరిజన మోర్చా నాయకుల అక్రమంగా అరెస్టును ఖండిస్తూ వారిని వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వినోద్ రాథోడ్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏటి. కృష్ణ, అంకురి నరసింహ, గుండాల అంజయ్య, బిక్షపతి నాయక్, పబ్బు సైదులు, వెంకటరెడ్డి, సాంబశివగౌడ్, తిరుపతి గౌడ్, రెడ్డి శంకర్ ,జల్దాభాస్కర్ ,జితేందర్, వజ్రం కుమార్ ,కొర్ర రాజు, శంకర్‌నాయక్, నేనావత్ జయరాం, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల 52వ వర్ధంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పద్మశ్రీ ఘంటసాల 52వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక మిర్యాలగూడలోని ఆర్య సమాజ మందిర్లో స్వరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ ఘంటసాల బోయినపల్లి భుజంగారావు ముసా అలీ ఖాన్ హాజరైనారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ కల్చర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసచారి కందుకూరి సుదర్శన్ మాట్లాడుతూ ఘంటసాల కొన్ని వేల పాటలు పాడి సినిమా రంగానికి విశేష కృషి చేశారని నేటి తరంలో కూడా ఇప్పటికీ ఘంటసాల పాటలు అంటే అభిమానించని వారు ఉండరని, అటువంటి గొప్ప అమర గాయకుని స్మరించుకోవటం తెలుగు వారికి గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు ఘంటసాల పాటలు పాడి వినిపించడంతో వారందరిని ప్రముఖుల చేత సన్మానించారు.

త్వరితగతంగా గ్యాస్‌కు ఆధార్, సెల్ నెంబర్ లింక్ పూర్తి చేయాలి

నవతెలంగాణ- మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం, పట్టణంలో ఎల్పిజీ గ్యాస్ నెంబర్ కు సెల్ ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ లింక్ పనులు 85శాతం పూర్తయ్యాయని తహసీల్దార్ ఎన్. హరిబాబు తెలిపారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి ఉట్లపల్లి, తుంగపాడు, శ్రీనివాస్ నగర్, గూడూరు, రాయినిపాలెం గ్రామపంచాయతీలలో డాటా సేకరణ, నెంబర్ల లింక్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 7293 ఎల్పిజీ కనెక్షన్లలో 5,093 పూర్తయ్యాయని, 2200 చేయాల్సి ఉందని, మిర్యాలగూడ పట్టణంలో 8,562లలో 5,225 పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 3,000 సాయంత్రం కల్లా పూర్తి చేయాలని కోరామన్నారు.

ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించడం హర్షణీయం

చండూరు:నరేంద్రమోదీ ప్రభుత్వం 2023-24 సంవత్సరములో దేశంలో ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించడం హర్షణీయమని రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో భారతరత్న అవార్డు 1954లో ప్రారంభించారని దేశంలో 53 మందికి ఇచ్చి చివరగా 2019లో ముగ్గురికి ఇచ్చారని, 2020 నుండి 23 వరకు ఎవరికీ అవార్డులు ప్రకటించలేదని తెలిపారు. దేశ చరిత్రలో ఈ సంవత్సరం ఐదుగురికి భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ఎల్కే అద్వానీ బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్, ఎమ్మెస్ స్వామినాథన్, చౌదరి చరణ్ సింగ్, తెలుగు బిడ్డ దేశ ప్రజల కోసంఎనలేని సేవలు అందించిన మహనీయుడు పీవీ నరసింహా రావు కి అవార్డు ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు నేడు ప్రధానమంత్రి చేతుల మీదుగా భారతరత్న అవార్డును అందజేసి కుటుంబ సభ్యులను అభినందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి చండూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ పందుల సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నూతన ఎస్.ఐ గా నరసింహ్మా

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

గుడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా డి.నర్సింహ్మా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను నల్గొండ జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ ఎ.రంజిత్ రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి నడుచుకొని, శాంతిభద్రతలకు సహకరించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా హైదరాబాద్ నాగార్జునసాగర్ ప్రధాన రహదారి పై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి నివారణ చర్యలు చేపడతాం అన్నారు. నూతన ఎస్ఐకి గుడిపల్లి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.